TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




శనివారం మార్చి 14, 2026 | సంపుటి :01 | సంచిక :55 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# చేతిచమురు వదలకుండా ప్రపంచ దేశాల చర్యలు



- జపాన్: తన వద్ద ఉన్న 245 రోజుల నిల్వల నుంచి 80 మిలియన్ బ్యారెళ్ల (సుమారు 45 రోజులకు సరిపడా) చమురును మార్కెట్లోకి విడుదల చేసింది.
- దక్షిణ కొరియా: గత 30 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా చమురు ధరలపై పరిమితి (గ్రాతీఅషెవ ఝుజా) విధించింది. సాధారణ పెట్రోల్ ధరను 1.17 డాలర్లుగా నిర్ణయించింది.
- భారత్: లి ఇంధనం నల్లబజారుకు తరలకుండా నిత్యావసర సరకుల చట్టాన్ని అమలు చేస్తోంది.
- రాష్ట్రాలకు అదనంగా 48 వేల కిలోలీటర్ల కిరోసిన్‌ను కేటాయించింది.
- హోటళ్లు, రెస్టారెంట్లలో బయోమాస్, బొగ్గు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాల వాడకాన్ని ప్రోత్సహిస్తోంది.

2లో..

# ఎల్పీజీ ట్యాంకర్లను హర్మూజ్ దాటించేందుకు..



- ఇరాన్‌తో చర్చలు: హర్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయిన 8 ఎల్పీజీ ట్యాంకర్లను సురక్షితంగా దాటించేందుకు భారత్ ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ఇందుకు ఇరాన్ సానుకూలంగా స్పందించడం ఊరటనిచ్చే అంశం.
- చమురు నౌకల రాక: ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన రెండు చమురు నౌకలు బయటపడ్డాయి. ఒకటి భారత్‌కు చేరుకోగా, మరొకటి రెండు రోజుల్లో రానుంది. వీటి ద్వారా 3 మిలియన్ బ్యారెళ్ల చమురు అందుబాటులోకి రానుంది.

2లో..

## తిరుపతి నగర శివారులో భారీగా గ్యాస్ అక్రమ నిల్వలు



తిరుపతి: గ్యాస్ కొరత కలవరపెడుతున్న వేళ.. ఏపీలోని తిరుపతి నగర శివారులో భారీగా గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు బయటపడ్డాయి. పేజి 2లో ▶

## కామాఖ్య - చర్లపల్లి 'అమృత్ భారత్' ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం



హైదరాబాద్: అస్సాం, రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించే అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ అస్సాంలో ప్రారంభించారు. పేజి 2లో ▶

## తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నేతల సమ్మె నోటీసులు




హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ చేపట్టాలని ఆర్టీసీ జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. 2021 వేతన సవరణ 30శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని కోరారు. ఈ మేరకు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులిచ్చారు. "మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి. పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలి." అని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

# మూసీకి 20 టీఎంసీల గోదావరి జలాలు: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్సైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేజి 2లో ▶

»20 టీఎంసీల తరలింపు: మూసీ ప్రక్షాళన మరియు నగర తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించే పనులు ప్రారంభమయ్యాయి.

»నిరంతర ప్రవాహం: మూసీ నదిలో ఎప్పుడూ కనీసం 2.5 టీఎంసీల స్వచ్ఛమైన గోదావరి నీరు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నారు.

# తృణమూల్ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి

- అపాయింట్‌మెంట్ కోరిన కారణం: పశ్చిమ బెంగాల్‌లోని ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం రాష్ట్రపతిని కలవాలనుకుంది.
- ప్రోటోకాల్ ఉల్లంఘన: ఇటీవల రాష్ట్రపతి పశ్చిమ బెంగాల్ పర్యటనకు వెళ్లినప్పుడు తీవ్రమైన ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. సిలిగుడిలో జరిగిన 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సుకు ముఖ్య అతిథిగా వెళ్లిన ఆమెకు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస అధికారిక స్వాగతం లభించలేదు.



2లో..

# ఆవిష్కరణలు, పెట్టుబడులకు

## గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్ బాబు



వివరాలు 2 లో..

## హెచ్‌జే దొర మృతి పట్ల తెలుగు రాష్ట్రాల సీఎంల దిగ్భ్రాంతి



అమరావతి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీసుశాఖకు బ్రాండ్ క్రియేట్ చేయడంలో హెచ్‌జే దొర కీలక పాత్ర పోషించారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. నక్సల్స్ సమస్య పరిష్కరించడంలో సమర్థంగా వ్యవహించారన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, డీజీపీగా హెచ్‌జే దొర సేవలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంలో, పోలీసు శాఖను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించడమంటే ఇదేనా..? రాహుల్‌గాంధీకి హరీశ్‌రావు లేఖ



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వైఖరిపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీకి లేఖ రాశారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడతామని మేనిఫెస్టోలో చెప్పారు. రాహుల్‌గాంధీ రాజ్యాంగం చేతబట్టి దేశవ్యాప్తంగా నీతి సూత్రాలు చెప్పారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మరోలా వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ రక్షించడమంటే ఇదేనా..? ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అవకాశవాదం కోసం వాడుకుంటున్నారు" అని లేఖలో హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## తెలంగాణలో శాంతిభద్రతలు దిగజారాయి: కేటీఆర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బినామీ కంపెనీ అయిన కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్‌కు నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.
- సదరు కంపెనీపై నమోదైన కేసుల విచారణలో సాక్ష్యాలను ప్రభుత్వం కావాలనే మాయం చేస్తోందని, కోర్టులో సాక్ష్యాలు పోయాయని చెప్పడం దారుణమని ఆయన పేర్కొన్నారు.



2లో..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 14, 2026

# సంపాదకీయం

## ఒక ముగింపు, మరో ఆరంభం!

'రాజ్యాంగ విలువలను విశ్వసించే వాజపేయి నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీతో నేను పొత్తు పెట్టుకున్నాను. లౌకికవాద నేతగా, ఓట్లు కైవసం చేసుకునేందుకై హిందువులు--ముస్లింల మధ్య విభేదాలు, వైషమ్యాలు సృష్టించేందుకు ప్రయత్నించే నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీతో కలవలేను'... ఇవి, 2013 జూన్‌లో బీజేపీతో తెగతెంపులు చేసుకున్న సందర్భంలో నితీశ్‌కుమార్ ఉద్ఘాటనలు.
'నా రాజకీయ జీవితం మొదలయినప్పుడు బిహార్ శాసన వ్యవస్థ ఉభయ సభలలోను, పార్లమెంటు ఉభయ సభలలోను సభ్యుడుగా కావాలని ప్రగాఢంగా కోరుకునేవాణ్ణి'... ఇవి, 2026 మార్చిలో రాజ్యసభకు పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నానని ప్రకటించిన సందర్భంలో నితీశ్ చెప్పిన మాటలు!
భారత రాజకీయాలలో పదమూడు సంవత్సరాలు ఒక సుదీర్ఘకాలం. ఒక దశాబ్దం క్రితం మోదీకి దీటైన ప్రత్యర్థిగా ప్రఖ్యాతుడై ఆ తరువాత క్రమంగా ఆ స్థానం నుంచి దిగజారుతూ చివరకు ఇప్పుడు మార్గదర్శక్ మండల్ వంటి 'వృద్ధాశ్రమం'లోకి నెట్టివేతకు గురవుతోన్న నేత నితీశ్‌కుమార్. కాలం నిర్దయగా తెచ్చిన ఈ మార్పు మోదీ కేంద్రిత రాజకీయ విశ్వంలో అసహజమైనదేమీ కాదు.
నితీశ్‌కుమార్ విద్యాధిక రాజకీయవేత్త. ఇంజనీరింగ్ పట్టభద్రుడైన ఆయన 2005లో బిహార్ ముఖ్యమంత్రిగా రెండోసారి పదవీ ప్రమాణం చేశారు. బిహార్‌ను ఆ రోజుల్లో భారతదేశ రాజకీయ భ్రష్టత్వానికి చిహ్నంగా పరిగణించేవారు. ఎన్నో ప్రతికూలతలను అధిగమిస్తూ రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన నితీశ్, ఆ రాష్ట్ర రాజకీయాలను పునరావిష్కరించారు. అంతకంటే ముఖ్యంగా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకై ఆయన తనను తాను అనేకసార్లు ప్రభావవంతంగా పునరావిష్కరించుకున్నారు! సమకాలీన భారతదేశంలో నితీశ్‌కుమార్ వలే తరచూ భిన్న పార్టీలతో జట్టు కడుతూ అధికారాన్ని నిలబెట్టుకున్న రాజకీయవేత్త మరొకరు లేరు. ఉన్నా, వారి సంఖ్య చాలా తక్కువ అని నిస్సంకోచంగా చెప్పవచ్చు. ఆయన రాజకీయ కసరత్తులు అపూర్వమైనవి. నితీశ్ తాజా రాజకీయ ప్రస్థానం ఆ అసాధారణ రాజకీయాలకు అంతిమంగా స్వస్తి వాక్యం పలికింది. ఇప్పుడు నితీశ్ పాట్నా అధికార నడవాలకు చాలా దూరంగా ఢిల్లీలోని పార్లమెంటుకు వెళ్లనున్నారు. రెండు దశాబ్దాల పాటు బిహార్ రాజకీయాలను నిర్దేశించిన ఘటనా ఘటన సమర్థుడు నితీశ్‌కుమార్. అయినా ఇప్పుడు ఆయన పాట్నాను వీడి న్యూఢిల్లీకి వెళ్లిపోక తప్పడం లేదు. బిహార్ నుంచి ఆయన నిష్క్రమణ లోగుట్టు ఏమైనప్పటికీ పాలక కూటమిలో అధికార సమతుల్యత నిర్ణయాత్మకంగా మారిపోయింది. మోదీ హయాంలో మాత్రమే ఇటువంటి మార్పులుచోటు చేసుకోవడం పరిపాటి. బిహార్‌లో అధికారాన్ని సంపూర్ణంగా స్వాధీనం చేసుకోవడమనేది భారతీయ జనతా పార్టీకి చాలా కాలంగా సాధించలేని లక్ష్యంగా ఉండిపోయింది. జాతీయ స్థాయిలో అధికారాన్ని వరుసగా గెలుచుకుంటున్నప్పటికీ బిహార్‌లో మాత్రం అధికార కైవసం ఒక అసంపూర్ణ లక్ష్య సాధనగా మిగిలిపోయింది. రాజకీయాలు 'మండలీకరణ' అయిన నేపథ్యంలో అగ్రకులాల పార్టీ అనే ముద్ర నుంచి బీజేపీ బయటపడలేకపోవడం వల్లే బిహార్‌లో బీజేపీకి అధికారం దక్కడం అసాధ్యమైపోయింది. వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధికి ముఖ్యమంత్రిగా నితీశ్ ఇతోధిక కృషి చేశారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ బిహార్‌లో నిలదొక్కుకునేందుకూ బాగా తోడ్పడ్డారు. సుపరిపాలనను అందించడం ద్వారా తన పార్టీ సామాజిక పునాదులను పటిష్ఠ పరచుకోవడంలో సఫలమయ్యారు. ఒక ప్రాంతీయ నాయకుడిగా ఆయనకు లభించిన ప్రజాదరణ, గౌరవ ప్రతిపత్తులు బిహార్‌లో బీజేపీ ఎదుగుదలను ఒక విధంగా కట్టడి చేశాయని చెప్పవచ్చు. అయితే రోజులన్నీ నితీశ్‌కు అనుకూలంగా లేవు. అసెంబ్లీ లేదా లోక్‌సభకు ఎన్నికలు జరిగిన ప్రతిసారీ బిహార్‌లో బీజేపీకి లభించిన ఓట్లు, సీట్ల సంఖ్య పెరుగుదల విస్మరించలేని రాజకీయ వాస్తవంగా స్థిరపడింది. ఒకప్పుడు నితీశకుమార్ నాయకత్వంలోని జనతాదళ్ (యునైటెడ్)కు జూనియర్ భాగస్వామిగా ఉన్న బీజేపీ క్రమంగా ఎన్డీఏలో ఒక శక్తిమంతమైన పార్టీగా ప్రభవించింది. 2020 శాసనసభా ఎన్నికలలో జనతాదళ్(యు) కంటే ఎక్కువ సీట్లు బీజేపీ గెలుచుకున్నది. ఈ విజయం బిహార్‌లో ఆ పార్టీకి ఒక మేలు మలుపు. నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. బిహార్‌లో తమ పార్టీ సొంత కాళ్లపై నిలబడి అధికారాన్ని స్వాధీనం చేసుకోవాలనేది బీజేపీ జాతీయ నాయకత్వ దీర్ఘకాలిక లక్ష్యం. కనుకనే జనతాదళ్ (యు) కంటే తమకు ఎక్కువ సీట్లు లభించినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడం రాజకీయంగా తమకు శ్రేయస్కరం కాదని బీజేపీ నాయకత్వం గుర్తించింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలలో ఆయనకు అపారమైన పలుకుబడి ఉన్నది. ఇప్పుడు నితీశ్‌ను గౌరవప్రదంగా రాజ్యసభకు పంపించడం ద్వారా బీజేపీ ఏకకాలంలో రెండు లక్ష్యాలను సాధించింది. బిహార్ అధికార వ్యవస్థల్లో తన సంపూర్ణ ప్రాబల్యాన్ని నెలకొల్పుకోవడంలో సఫలమయింది. ప్రత్యక్ష ఘర్షణ, ఆకస్మిక విచ్ఛిన్నం తదితర గజిబిజి రాజకీయ పరిస్థితులు తలెత్తవలసిన అవసరం లేకుండానే తన ప్రాబల్యాన్ని సంపూర్ణంగా నెలకొల్పుకోగలిగింది. బిహార్‌లో బీజేపీ చాణక్యాన్ని ఒక మృదువైన రాజకీయ తిరుగుబాటుగా అభివర్ణించవచ్చు. భారత రాజకీయాలలో ఇటువంటి ఎత్తుగడలు కొత్తవేమీ కావు. వ్యూహాత్మక ఉపయుక్తతను కోల్పోయిన నాయకులు గౌరవప్రదంగా క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించేందుకు అవకాశాలను కల్పించడం ఒక సంప్రదాయంగా వస్తోంది. గవర్నర్లుగా లేదా పార్లమెంటరీ పదవులలో నియమితులు కావడం జరుగుతోంది. బిహార్ ముఖ్యమంత్రి పదవి నుంచి నితీశ్ గౌరవప్రద నిష్క్రమణకు ఒక విస్తృత ప్రాధాన్యమున్నది. దేశ రాజకీయాలలో అగ్రనాయక ద్వయంగా వెలుగొందుతోన్న నరేంద్ర మోదీ-- అమిత్ షాల రాజకీయ కార్యాచరణ శైలిని ఆ ఉదంతం పూర్తిగా ప్రతిబింబించింది. మోదీ--షాల శక్తిమంతమైన నాయకత్వం ఆలంబనతో బీజేపీ ఒక కేంద్రీకృత ఎన్నికల యంత్రాంగంగా పని చేస్తోంది. విజయాలే లక్ష్యంగా ఎన్నికలలో పొత్తులకు ప్రాంతీయ పార్టీలను ఆహ్వానిస్తున్నారు. కొన్ని సందర్భాలలో అటువంటి పొత్తులు తప్పనిసరి కూడా. అయితే పొత్తు పెట్టుకున్న ప్రాంతీయ పార్టీలను శాశ్వత భాగస్వామ్య పక్షాలుగా బీజేపీ పరిగణించడం లేదు. ఆ పొత్తుల చరిత్ర ఒకే రీతిలో ఉంటోంది. తొలుత ఒక కూటమిలో భాగస్వాములవుతారు. ఆ తరువాత కూటమిలోని పెద్ద పార్టీ సంస్థాగతంగా విస్తరిస్తుంది. అంతిమంగా భాగస్వామ్య పక్షాల మధ్య అధికార సమతుల్యత మారుతుంది. ఫలితంగా పొత్తు పెట్టుకున్న భాగస్వామ్య పక్షాన్ని పక్కకు నెట్టివేస్తారు. అసోంలో ఏజీపీతోను, మహారాష్ట్రలో శివసేనతోను, గోవాలో ఎమ్‌జీపీతోను బీజేపీ పొత్తుల చరిత్ర పూర్తిగా ప్రస్తావిత ఘటనల క్రమాన్ని ప్రతిబింబిస్తుందనడం సత్యదూరం కాదు. ప్రాబల్య ప్రాభవాలను కోల్పోయిన ప్రాంతీయ పార్టీల స్థానంలో బీజేపీ బలపడి సుస్థిరమవడమే ఎల్లెడలా జరిగింది. ఒక విస్తృత ప్రశ్నను కూడా మనం తరచి చూడవలసిన అవసరమున్నది: బిహార్ అధికార రంగం నుంచి నితీశ్ నిష్క్రమించిన తీరు తెన్నులు జాతీయ పాలక కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలకు ఎటువంటి సందేశాన్ని పంపుతున్నాయి? శక్తిమంతమైన ప్రాంతీయ రాజకీయ శక్తుల-- ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ, త్వరలో ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడులో అన్నాడీఎంకే --తో పాటు వ్యూహాత్మకంగా కీలకమైన వివిధ చిన్న పార్టీలు నేటి ఎన్డీఏలో భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. పార్లమెంటరీ సంఖ్యా బలానికి ఆ పెద్ద, చిన్న పార్టీల మద్దతు తప్పనిసరి.
అయితే సాధ్యమైన ప్రతిచోటా మిత్రపక్షాలను ఉపేక్షించి, నిర్వీర్యపరిచి అధికారాన్ని ఎటువంటి మినహాయింపు లేకుండా స్వాధీనం చేసుకోవడమే బీజేపీ దీర్ఘకాలిక లక్ష్యమన్న సత్యం ఆ భాగస్వామ్య పక్షాలకు బాగా తెలుసు. కనుకనే తమకు ఏ క్షణంలో ఎటువంటి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతాయో అన్న ఆందోళన ఆ పార్టీలలో తీవ్రంగా ఉన్నదన్న వాస్తవాన్ని ఎవరూ కొట్టివేయలేరు.

## కామాఖ్య - చర్లపల్లి 'అమృత్ భారత్' ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి
అస్సాంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కామాఖ్య, చర్లపల్లి మధ్య స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లతో ఈ రైలు సేవలు అందించనుంది. దీంతో ఈశాన్య ప్రాంతాల వైపు వెళ్లే ప్రయాణికులకు తక్కువ ఛార్జీలతో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. ఈ రైలు మార్గమధ్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని శ్రీకాకుళం రోడ్, విజయనగరం జంక్షన్, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం, తణుకు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది.

## తెలంగాణలో శాంతిభద్రతలు దిగజారాయి: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో శాంతి భద్రతలు దిగజారాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు ఆయన లేఖ రాశారు. సీఎం రేవంత్‌రెడ్డి బినామీ వ్యాపారాలు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. లేఖ ప్రతులను కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, అర్జున్‌రామ్ మేఘవాల్‌కు కూడా పంపారు. రేవంత్‌రెడ్డి బినామీ కంపెనీ కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్‌పై కేసులను ప్రభుత్వం తారుమారు చేసిందన్నారు.
" కేఎల్ఎస్ఆర్ సంస్థపై కేసులు నమోదు కాగా.. విచారణ వేళ సీఎం ఆదేశాలతో ప్రభుత్వం సాక్ష్యాధారాలను తారుమారు చేసింది. సాక్ష్యాలు పోయాయని కోర్టులో చెప్పడం దారుణం. అధికారులపై సీఎం ఒత్తిడి తెచ్చి సాక్ష్యాలను మాయం చేయించారు. రాష్ట్రంలో విచారణ సంస్థలు, పోలీసుల్ని నమ్మే పరిస్థితి లేదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయింది. కేఎల్ఎస్ఆర్ కంపెనీ దివాలా తీసినా రేవంత్‌రెడ్డి కాంట్రాక్టులు కేటాయిస్తున్నారు. ఆ సంస్థపై విచారణను అడ్డుకున్నారు. ఈ కంపెనీపై కేసుల విచారణ నిష్పాక్షికంగా జరిగేలా చూడాలి. కేంద్ర ఏజెన్సీలు విచారణ చేయాలని సుప్రీంకోర్టు సూచించినా రాష్ట్రం పట్టించుకోవట్లేదు. కేఎల్ఎస్ఆర్‌పై కేంద్ర ఏజెన్సీలతో సమగ్ర దర్యాప్తు చేయించాలి" అని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులకు

మొదటి పేజీ తరువాయి
ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రి÷-జడెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళ్తుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## మూసీకి 20 టీఎంసీల గోదావరి జలాలు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి
రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు.
"నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టాం. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా? మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణనలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలి"

## చేతిచమురు వదలకుండా ప్రపంచ దేశాల చర్యలు

మొదటి పేజీ తరువాయి
ఇరాన్ యుద్ధం తీవ్రం కావడంతో 20శాతం ప్రపంచ చమురు రవాణాకు మార్గమైన హర్మూజ్ జలసంధి మూసుకుపోయింది. ఈ మార్గంలో నుంచి నౌకలు ప్రయాణించడమంటే మృత్యువును వెతుక్కొంటూ వెళ్లినట్లే. ఏ క్షణాన ఏ ముప్పు వచ్చి నౌకలపై పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మరోవైపు చమురు ధరలను అదుపు చేయడానికి అమెరికా ఇప్పటికే 172 మిలియన్ బ్యారెళ్ల చమురును విడుదల చేస్తామని ప్రకటించడంతో పాటు అంతర్జాతీయ ఇంధన సంస్థ ఐఈఏతో కలిసి దీనిని 400 మిలియన్ బ్యారెళ్ల వరకు తీసుకెళతామని పేర్కొంది. అయినా, చమురు ధరలు అదుపుకాకపోవడంతో ప్రపంచంలోని వివిధ దేశాలు ఇంధన సంక్షోభం నుంచి బయటపడేందుకు చర్యలు తీసుకొంటున్నాయి.
ఇన్నాళ్లు రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయొద్దని ప్రపంచ దేశాలను బెదిరించిన అమెరికా ఇప్పుడు వెనక్కి తగ్గింది. కొంత చమురును రష్యా నుంచి కొనుగోలు చేసేలా నిబంధనలను సడలించింది.
ఆస్ట్రేలియా తన రిజర్వుల నుంచి 762 మిలియన్ లీటర్ల పెట్రోల్, డీజిల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. దీంతో గ్రామీణప్రాంతాల్లో చమురు కొరత అదుపులోకి వస్తుందని అంచనా వేస్తోంది. ఇంధన నాణ్యత ప్రమాణాలను కూడా సడలించడంతో అధిక సల్ఫర్ ఉండే అన్ లెడెడ్ పెట్రోల్ విక్రయాలకు కూడా అవకాశం కల్పించింది.
జపాన్ తన రిజర్వుల నుంచి 80 మిలియన్ బ్యారెళ్ల చమురును విడదల చేసింది. తన వద్ద ఉన్న 245 రోజులకు సరిపడా నిల్వల్లో ఇది 45 రోజుల మొత్తానికి సమానం.
దక్షిణ కొరియా చమురు ధరపై పరిమితిని విధించింది. ఈ రకంగా చేయడం గత 30 ఏళ్లలో ఇదే తొలిసారి. సాధారణ పెట్రోల్ ధర 1.17 డాలర్లుగా నిర్ణయించింది.
భారత్‌లో ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్ నల్లబజారుకు వెళ్లకుండా నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది. వంట ఇంధనం కోసం రెగ్యులర్ కోటా కింద విడుదల చేసే కిరోసిన్‌కు అదనంగా మరో 48 వేల కిలోలీటర్లను రాష్ట్రాలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ఆతిథ్య, రెస్టారంట్ రంగాల్లో బయోమాస్, బొగ్గు తదితర ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించుకొనేందుకు నెల రోజులు పాటు అనుమతులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.
ఏసీల వినియోగం తగ్గించాలని, లైట్లను త్వరగా ఆఫ్ చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రజలకు సూచించింది. అంతేకాదు ప్రయాణాలను వీలైనంత తగ్గించుకోవాలని పేర్కొంది.
పాకిస్థాన్ పాఠశాలలను మూసివేయడం, వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు అనుమతులు ఇవ్వడం వంటి చర్యలు తీసుకొంది.

## ఎల్పీజీ ట్యాంకర్లను హర్మూజ్ దాటించేందుకు..

మొదటి పేజీ తరువాయి
దేశంలో వంటగ్యాస్ కొరతపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం చర్యలు చేపట్టింది. ఇప్పటికే బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు ప్రయత్నిస్తుండగా.. వంటగ్యాస్ లభ్యతను పెంచేందుకు భారత్‌కు రావాల్సిన ఎల్పీజీ ట్యాంకర్ల కోసం ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయమీడియా కథనాలు వెల్లడించాయి. భారత్‌కు పయనమైన 8 ఎల్పీజీ ట్యాంకర్లు ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం హర్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయాయి. వీటిని సురక్షితంగా జలసంధిని దాటించేందుకు భారత ప్రభుత్వం ఇరాన్ తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇందుకు ఇరాన్ అధికారులు సానుకూలంగానే స్పందిస్తున్నారని, త్వరలోనే ఆ ట్యాంకర్లు హర్మూజ్‌ను దాటే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

**ఎల్పీజీ బ్లాక్‌లో అమ్మేవారిని వదిలిపెట్టకండి**

మరోవైపు, ఇప్పటికే పశ్చిమాసియా యుద్ధ జ్వాలల నుంచి రెండు చమురు నౌకలు చాకచక్యంగా బయటపడ్డాయి. ఇందులో ఒకటి బుధవారం భారత్‌కు చేరుకోగా.. మరొకటి రెండ్రోజుల్లో రానుంది. ఈ రెండింటి ద్వారా 3 మిలియన్ బ్యారెళ్ల చమురు అందుబాటులోకి రానుంది.

**కేరళలో 40శాతం హోటళ్లు బంద్**

ఇదిలాఉండగా.. దేశంలో వంటగ్యాస్ కొరత ఆందోళనలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. ఇప్పటికే పలు నగరాల్లో వాణిజ్య సిలిండర్లు (ఞా+ జఎశ్రీఅఅనవతీం) దొరకట్లేదు. దీంతో హోటళ్లు, రెస్టారంట్లు, హాస్టళ్ల నిర్వహణకు ఇబ్బందులు తలెత్తాయి. ఇప్పటికే కొన్ని హోటళ్లు మూతపడ్డాయి. కేరళలో శుక్రవారం నాటికి 40శాతం రెస్టారంట్లు పనిచేయడం లేదు. ప్రత్యామ్నాయ కుకింగ్‌కు అవకాశం లేకపోవడంతో తాము వ్యాపారం నిలిపివేస్తున్నామని ఆయా రెస్టారంట్ల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి. దేశంలో ఇంధన కొరత లేదని కేంద్రం ప్రకటించినప్పటికీ.. కొన్ని గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాలు, పెట్రోల్ బంకుల బయట ప్రజలు బారులు తీరడం ఆందోళన కలిగిస్తోంది.

## తృణమూల్ నేతలకు అపాయింట్‌మెంట్ ఇవ్వని రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరిన తృణమూల్ నేతలకు చుక్కెదురైంది. సమయాభావం వల్ల వారిని రాష్ట్రపతి కలవడం సాధ్యం కాదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్‌లో ఆదివాసీలకు అందుతున్న సంక్షేమ పథకాలను రాష్ట్రపతికి తెలియజేసేందుకు 12 మంది సభ్యులతో కూడిన టీఎంసీ బృందం అనుమతి కోరగా.. ఈ మేరకు సమాధానం వచ్చింది. అయితే, వచ్చే వారం అయినా తమకు రాష్ట్రపతి సమయం కేటాయించాలని కోరుతూ ఆ బృందం మరో లేఖను రాష్ట్రపతి భవన్‌కు పంపించినట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. నాడు దీనిపై ముర్ము స్వయంగా అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తర బెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని నాడు తెలిపారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు సీఎం నుంచి గానీ.. మంత్రుల నుంచి గానీ అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సిన ఆదివాసీ సదస్సుకు ఆ రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని ఆమె ప్రశ్నించారు. 9వ అంతర్జాతీయ సంతాల్ సదస్సులో ప్రసంగించడానికి రాష్ట్రపతి బెంగాల్‌లోని సిలిగుడికి వెళ్లిన సందర్భంగా ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఈ ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య పరస్పర విమర్శలు చెలరేగాయి.

## తిరుపతి నగర శివారులో భారీగా గ్యాస్ అక్రమ నిల్వలు

మొదటి పేజీ తరువాయి

అవిలాల పంచాయతీ పరిధిలో దాదాపు 400 గ్యాస్ సిలిండర్లను పౌరసరఫరాల శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్యాస్ సిలిండర్లు అక్రమంగా నిల్వ చేసినట్లు సమాచారం అందుకున్న జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచల రాజు తన సిబ్బందితో వెళ్లి సోదాలు నిర్వహించారు. గో గ్యాస్ పేరుతో గోదాముల్లో సిలిండర్లు నిల్వ చేసినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. వైకాపా హయాంలో గో గ్యాస్ పేరుతో తిరుమలకు అక్రమంగా గ్యాస్ సరఫరా అయినట్లు గుర్తించారు. గో గ్యాస్ సంస్థకు 2019 వరకే గ్యాస్ సరఫరా అనుమతులున్నట్లు అధికారులు చెబుతున్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 14, 2026

# మలేషియా వదిలి వెళ్లండి..




మలేషియాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులకు అక్కడి ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీచేసింది. సరైన వీసా పత్రాలు లేకుండా లేదా వీసా గడువు ముగిసినా అక్కడే ఉంటున్నవారు ఏప్రిల్ 30లోగా దేశం విడిచి వెళ్లాలని సూచించింది.

గడువు తర్వాత కూడా కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో మలేషియాలోని ఎన్నారై సంఘాలు భారతీయులను అప్రమత్తం చేస్తున్నాయి.

**స్పెషల్ డ్రైవ్ అమలు**

అక్రమ వలసదారులు ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోకుండా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లేలా మలేషియా ప్రభుత్వం 'మైగ్రెంట్ రిపాట్రియేషన్ ప్రోగ్రామ్ 2.0 అమలు చేస్తోంది. ఈ పథ కం ద్వారా గడువులోపు దరఖాస్తు చేసుకున్నవారు కేవలం నామమాత్రపు జరిమానా చెల్లించి చట బద్ధంగా తమ దేశాలకు వెళ్లే అవకాశం కల్పించారు. ఈ పథకం గడువు ఏప్రిల్ 30తో ముగియనుంది.

**గడువు తర్వాత చర్యలు**

గడువు తర్వాత దేశంలో అక్రమంగా ఉంటున్నవారిపై మలేషియా అధికారులు కఠిన చర్యలు తీసుకునే అవకాశముంది. గడువు ముగిసిన వెంటనే దేశవ్యాప్తంగా తనిఖీలు చేపట్టి పత్రాలు లేని వారిని గుర్తించి అరెస్టు చేస్తారని తెలుస్తోంది. ఒకసారి అరెస్టు అయితే భారీ జరిమానాలు, జైలుశిక్ష కూడా ఎదుర్కోవాల్సి రావచ్చని ఎన్ఆర్ఐ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

**పాస్‌పోర్ట్ లేనివారికి ప్రత్యేక సదుపాయం**

కొంతమంది భారతీయుల వద్ద పాస్‌పోర్టులు పోవడం లేదా చెల్లుబాటు కాలేకపోవడం వంటి సమస్యలు ఉన్న నేపథ్యంలో కౌలాలంపూర్‌లోని భారత హైకమిషన్ ప్రత్యేకంగా ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తోంది. ఈ సర్టిఫికెట్ ఆధారంగా పాస్‌పోర్ట్ లేకపోయినా భారత్‌కు తిరిగి వెళ్లే అవకాశం ఉంటుంది.

**అప్రమత్తంగా ఉండాలి**

మలేషియాలో ఉన్న తమ బంధువులకు ఈ విషయాన్ని వెంటనే తెలియజేసి, గడువులోపు స్వదేశానికి తిరిగివచ్చేలా ప్రోత్సహించాలని రాష్ట్ర ఎన్నారై సలహాకమిటీ వైస్ చైర్మన్ మందా భీమ్‌రెడ్డి, సభ్యులు స్వదేశ్, ఎన్ఆర్ఐ సంఘాలు కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాయి. చట్టపరమైన ఇబ్బందులు లేకుండా గౌరవప్రదంగా స్వదేశానికి చేరుకునేందుకు ఇదే చివరి అవకాశం కావడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాయి.

## క్షేత్ర స్థాయి నందు ప్రజల్లో అపోహాలు సృష్టిస్తే కఠిన చర్యలు

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిపక్షాలకు హెచ్చరిక**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:13,**

ప్రజల్లో లేని పోనీ అపోహాలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందర గోళానికి గురి కావొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి





కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడి నందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగ దారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగు తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి, గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ రాజేశ్వరి, సివిల్ సప్లయ్ అధికారి సుదర్శన్, డిఎంసిఎస్ మురళి కృష్ణ, వ్యవసాయ అధికారి రాజారత్నం, ఉద్యాన వన శాఖ అధికారి సత్తార్ , ఇరిగేషన్, మార్కెటింగ్ అధికారులు తదితరలు పాల్గొన్నారు.

## సినిమా టికెట్ రేట్ల పెంపుపై సుప్రీంకోర్టు స్టే

**భారతీయ వెలుగు న్యూఢిల్లీ :**



సినిమా టికెట్ ధరల పెంపుపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిలిపివేసింది. టికెట్ రేట్లు పెంచాలంటే సినిమా విడుదలకు 90 రోజుల ముందే ప్రభుత్వం జీవో జారీ చేయాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనిపై మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. టికెట్ ధరల పెంపుపై ఎప్పుడూ అనుసరిస్తున్న విధానాన్నేపాటించాలని సూచించింది.

## కొత్త పార్టీని ప్రారంభించిన శశికళ



**భారతీయ వెలుగు ప్రతినిధి చెన్నై**

తమిళనాడులో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే బహిష్కృత నేత, మాజీ సీఎం దివంగత జయలలిత సన్నిహితురాలు వీకే శశికళ కొత్త పార్టీని ప్రారంభించారు. పార్టీ పేరును 'ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మునేట్ర కజగం'గా వెల్లడించారు. కొబ్బరి చెట్టును పార్టీ గుర్తుగా ప్రకటించారు. తన అనుచరులతో కలిసి మీడియా ఎదుట వివరాలు వెల్లడించారు.

## 'అవంతి'కి అటానమస్ హోదా

**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి13:**




అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని గుంతపల్లి గ్రామంలో గల అవంతి విద్యాసంస్థల ఆవరణలో ఉన్న అవంతి ఫార్మసీ కళాశాలకు యూజీసీ స్వయం ప్రతిపత్తి హోదా (అటానమస్) లభించింది. ఈ హోదా దాదాపు పదేళ్ల పాటు కొనసాగనున్నట్లు కళాశాల చైర్మన్ ముత్తెంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. దీంతో పాటు జెఎన్టీయూహెచ్ నుంచి కూడా స్వయంప్రతిపత్తి హోదా లభించిందని హర్షం వ్యక్తం చేస్తూ కళాశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. విశిష్టమైన గుర్తింపు లభించడంతో తమ విద్యాసంస్థల్లో విద్య నాణ్యతతో పాటు పరిశోధన, విద్యార్థుల అభివృద్ధి కోసం మరింత కట్టుబడితో పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకురాలు కల్వకుంట్ల కవిత: రాకేష్ గైక్వాడ్

**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 13:**

తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడే ధైర్యవంతురాలు మహిళా శక్తికి ప్రతీక ప్రజల కోసం సేవ చేసే నాయకురాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా హరి బోలి డివిజన్ తెలంగాణ జాగృతి యువ నాయకులు రాకేష్ గైక్వాడ్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో పోరాటాలు చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న కల్వకుంట్ల కవితను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎన్నో



ఆటుపోట్లును ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తు, మహిళా ధైర్యానికి ప్రతిరూపం తెలంగాణ గౌరవానికి ప్రతీక, పదవులు వచ్చినా పోయిన ప్రజల కోసం చేసే సేవా ఎప్పటికీ నిలిచి పోతుందని ప్రజల గుండెల్లో ఆదరణతో ముందుకు వెళుతున్న కల్వకుంట్ల కవితకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫౌండర్ చైర్మన్ వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి, తెలంగాణ జాగృతి స్టేట్ కార్యనిర్వాక కార్యదర్శి ధూగుంట్ల నరేష్ ప్రజాపతి, తెలంగాణ జాగృతి యూత్ వింగ్ అల్వాల జితేందర్, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఏల్కొండ రామకోటి, ఎస్టీ సెల్ నాయకుడు రాంజీ నాయక్, తెలంగాణ జాగృతి హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్, తెలంగాణ జాగృతి వ నాయకులు హర్ష అస్తానా, శ్రీకర్, రాజు తారకేశ్వరి నేత ,రాజ్ కుమార్, ఓంకార్ స్వామి, నందాల అనిల్ కుమార్, నితీష్, నిల్లై భూషణ్ రాయ్, అస్థాన, రూప్ సింగ్, సచిన్, శశి, పల్లవి ముఖేష్, రాహుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బూతు స్థాయి ఏజెంట్లను నియమించండి

**– జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:13,**

బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునః పరిశీలన (ఎస్ఆర్ఐ)లో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ, లక్ష్యం మేరకు మ్యాపింగ్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూత స్థాయి అధికారుల, ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులకు మ్యాపింగ్ ప్రత్యేకతపై విధి విధానాలను సూచించారు.




పది రోజుల్లోగా 80శాతం లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జూమ్ ద్వారా తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ

జిల్లాలో 68.30 శాతం మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో బూతు స్థాయి అధికారులను ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ ప్రక్రియను



వేగవంతం చేయాలన్నారు. మసకతో కూడిన ఫోటోలు, లాజికల్ ఎర్రర్స్, మార్పులను గుర్తించి సరిచేసుకోవాలని తెలిపారు. డబల్ వున్న ఓట్లను గుర్తించి వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 6, 7, 8 ఫారాల పెండింగ్ కు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో 1133 సూపర్వైజర్లు, బూతు స్థాయి అధికారులున్నారని, గుర్తిపు కార్డులు లేనివారిని కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 946 బూతు స్థాయి ఏజెంట్లు ఉన్నారని, రాజకీయ ప్రతినిధులను సంప్రదించి మిగతా బూతు స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ, గ్రామ స్థాయిలలో మెరుగ్గా పనిచేసినట్లయితే 85శాతం మ్యాపింగ్ అవుతుందని, దీనిపై తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాటులకు తావు నీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్వో మంగీలాల్, ఆర్డీవో వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తహసిల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ల మధ్య గ్యాస్ బుకింగ్ కు 45 రోజుల గడువు




**– పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల నిబంధన కొనసాగింపు.**

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సరఫరాలో ఏర్పడిన ఒత్తిడిని తగ్గించేందుకు కేంద్రం బుకింగ్ నిబంధనల్లో కీలక మార్పు చేసింది. ఇప్పటికే రెండు సిలిండర్ల మధ్య బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచిన సర్కారు తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడువును ఏకంగా 45 రోజులకు పెంచుతున్నట్లు ప్రకటించింది. అయితే పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతమున్న 25 రోజుల నిబంధ ననే కొనసాగనుంది. ఏదేమైనా కేంద్రం తెచ్చిన కొత్త నిబంధనతో గ్రామీణ ప్రాంతాల్లోని పెద్ద కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది. 5 గురి కంటే ఎక్కువ మంది ఉండే కుటుంబానికి నెలలోపే ఒక గ్యాస్ సిలిండర్ అయిపోయే క్రమంలో మిగతా రోజులకు ఎలా అన్నది ప్రశ్నార్థకం కానుంది. కాగా, గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్ ను నిరోధించడానికే బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచినట్లు రెండు రోజుల క్రితమే కేంద్రం తెలిపింది. గతంలో 55 రోజులకోసారి గ్యాస్ బుకింగ్ చేసుకున్న వారు.. ఇటీవల 15 రోజులకే గ్యాస్ బుకింగ్ చేసుకుంటున్నట్లు తమ దృష్టికొచ్చిన నేపథ్యంలోనే నిబంధనలు కఠినతరం చేసినట్లు వెల్లడించింది.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కీలక పాత్ర

**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/రామవరం):**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో పాడి పశువులు కీలక పాత్ర పోషిస్తాయని ఇవి ముఖ్యంగా చిన్న,సన్నకారు రైతులకు,భూమి లేని కూలీలకు స్థిరమైన రోజువారీ ఆదాయాన్ని,ఉపాధిని కల్పిస్తాయని ఎమ్మెల్యే



నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మండలం రామవరంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథక గోడ పత్రికను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత టీకా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గాలికుంటు వంటి సీజనల్ వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నల్లమిల్లి సూచించారు.ఈ కార్యక్రమంలో కుతుకులూరు సర్పంచ్ గొల్లు హేమ తులసి, కర్రి చిన్నారెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 14, 2026

# అక్రిడిటేషన్ యుద్ధం...! జర్నలిస్టు వర్సెస్ వ్యవస్థ..

» అక్రిడేషన్ విధానంపై హైకోర్టులో చారిత్రాత్మక న్యాయపోరాటం


» చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు జర్నలిస్టు వాదనలు

» అక్రిడేషన్ విధానంపై హైకోర్టులో కీలక విచారణ

» చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో కొనసాగుతున్న నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ నారా అసోసియేషన్ పోరాటం

» ఒక జర్నలిస్టు... ఎటువంటి న్యాయవాది సహాయం లేకుండా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ , జస్టిస్ రఘునందన్ రావు ముందు నిలబడి తన వృత్తి సమస్యలను వినిపించడం అరుదైన విషయం..

» చిన్న పత్రికలు, గ్రామీణ జర్నలిస్టుల హక్కుల కోసం కొనసాగుతున్న పోరాటం




**భారతీయ వెలుగు అమరావతి, :**
ఒక జర్నలిస్టు... ఎటువంటి న్యాయవాది సహాయం లేకుండా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రఘునందన్ రావు ముందు నిలబడి తన వృత్తి సమస్యలను వినిపించడం అరుదైన విషయం. కానీ అదే పని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జరుగుతోంది.

జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు. అది సమాజానికి నిజాలను తెలియజేసే బాధ్యత. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా గుర్తింపు పొందింది. అయితే ఆ మీడియాను నడిపే జర్నలిస్టులకే సరైన గుర్తింపు, రక్షణ లేకపోతే పరిస్థితి ఎంత క్లిష్టంగా మారుతుందో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఒక న్యాయపోరాటం స్పష్టంగా చూపిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అక్రిడేషన్ విధానంపై దాఖలైన రిట్ పిటిషన్‌పై నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ కేసు నేరుగా చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రఘునందన్ రావు లతో కూడిన డివిజన్ బెంచ్ ముందు విచారణకు రావడం విశేషంగా నిలిచింది. విచారణ అనంతరం కోర్టు తదుపరి విచారణ తేదీని 23 ఏప్రిల్ 2026గా నిర్ణయించింది.

ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ .84 ద్వారా అమల్లోకి వచ్చిన "ఆంధ్రప్రదేశ్ స్టేట్ మీడియా అక్రిడేషన్ రూల్స్--2025"ను సవాల్ చేస్తూ ఈ రిట్ పిటిషన్ దాఖలైంది. ముఖ్యంగా చిన్న సర్క్యులేషన్ పత్రికలు, గ్రామీణ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నారా ఈ న్యాయపోరాటాన్ని ప్రారంభించింది.

### » డివిజన్ బెంచ్ ముందు విచారణ

ఈ కేసు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మరియు న్యాయమూర్తి రఘునందన్ రావులతో కూడిన డివిజన్ బెంచ్ ముందు విచారణకు వచ్చింది. విచారణ ప్రారంభమైన తరువాత ప్రభుత్వ తరఫున హాజరైన గవర్నమెంట్ ప్లీడర్ జిపి కోర్టుకు ప్రాథమికంగా స్పందించారు. కేసులో ఉన్న అంశాలపై ప్రభుత్వం తరఫున సమగ్రంగా స్పందించడానికి, సంబంధిత అధికారులతో సంప్రదించి సూచనలు పొందడానికి కొంత గడువు ఇవ్వాలని జి.పి ధర్మాసనాన్ని కోరారు. ప్రభుత్వ తరఫు అభ్యర్థనను పరిశీలించిన చీఫ్ జస్టిస్ ధర్మాసనం ఆ అభ్యర్థనను ఆమోదిస్తూ కేసు తదుపరి విచారణను 23 ఏప్రిల్ 2026కు వాయిదా వేసింది. అంతవరకు ప్రభుత్వం తమ వాదనలను సిద్ధం చేసుకుని కోర్టుకు సమర్పించాలని ధర్మాసనం సూచించింది.

### » చీఫ్ జస్టిస్ పర్యవేక్షణలో కేసు

ఈ కేసు నేరుగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు విచారణకు రావడం జర్నలిస్టుల సమస్యలకు ఉన్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తోందని మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. చీఫ్ జస్టిస్ పర్యవేక్షణలో ఈ కేసు ఈ దశకు రావడం నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ సాధించిన ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు.

### » తాత్కాలిక ఆదేశం లేకపోయినా పోరాటం కొనసాగుతుంది

ఈరోజు విచారణలో తాత్కాలిక ఉపశమనం (ఇంటరిమ్ ఆర్డర్) లేదా నోటీసులపై నిర్ణయం వెలువడకపోయినా, ఈ కేసు పూర్తిస్థాయిలో విచారణకు వచ్చే అవకాశముందని సంఘం పేర్కొంది. కోర్టు ప్రక్రియలో కొన్నిసార్లు సమయం పట్టడం సహజమని, కానీ జర్నలిస్టుల హక్కుల కోసం ఈ న్యాయపోరాటం నిరంతరం కొనసాగుతుందని సంఘం స్పష్టం చేసింది.

### » ప్రభుత్వ జీవోతో ప్రారంభమైన వివాదం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 19 ఆగస్టు 2025న జీవో ఎంఎస్ నంబర్ +.నా.వీం.చీశీ.84 జారీ చేసింది. ఈ జీవో ద్వారా "ఆంధ్రప్రదేశ్ స్టేట్ మీడియా అక్రిడేషన్ రూల్స్--2025" అమల్లోకి తీసుకొచ్చింది. ప్రభుత్వం ప్రకారం ఈ కొత్త విధానం మీడియా అక్రిడేషన్ వ్యవస్థను క్రమబద్ధం చేయడమే లక్ష్యంగా తీసుకొచ్చింది. కానీ జర్నలిస్టు సంఘాలు మాత్రం ఈ విధానంపై తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ప్రధానంగా ఒక నిబంధన పెద్ద వివాదానికి కారణమైంది. ఆ నిబంధన ఏమిటంటే రాష్ట్రస్థాయి మీడియా అక్రిడేషన్ పొందాలంటే తప్పనిసరిగా I&PR ఎంపానెల్‌మెంట్ ఉండాలి.

### » సమస్య ఎక్కడ వచ్చింది?

ప్రభుత్వం ఈ రెండు వేర్వేరు అంశాలను ఒకటిగా కలిపింది. అంటే ఎంపానెల్‌మెంట్ లేకపోతే అక్రిడేషన్ ఇవ్వం అనే నిబంధన అమల్లోకి వచ్చింది. ఇది చిన్న పత్రికలు, గ్రామీణ జర్నలిస్టులకు పెద్ద సమస్యగా మారింది.

### » పిటిషన్‌లో ఏమి కోరారు?

ఈ రిట్ పిటిషన్‌లో ప్రధానంగా క్రింది అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు: ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ .84 ద్వారా రూపొందించిన మీడియా అక్రిడేషన్ రూల్స్--2025 రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని ప్రకటించాలి,- అక్రిడేషన్‌ను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్ లేదా ఇతర పరిమితులతో అనుసంధానం చేయడం చట్టబద్ధం కాదని ప్రకటించాలి, చిన్న పత్రికలు, గ్రామీణ జర్నలిస్టులకు కూడా సమాన అవకాశాలు కల్పించేలా అక్రిడేషన్ విధానాన్ని పునర్విమర్శించాలని ఆదేశించాలి, జర్నలిస్టుల వృత్తిపరమైన గౌరవం, స్వేచ్ఛను కాపాడే విధంగా సమాన ప్రమాణాలతో వ్యవస్థ రూపొందించాలని కోర్టును కోరారు.

### » పార్టీ--ఇన్--పర్సన్‌గా జర్నలిస్టు వాదనలు

ఈ కేసులో అత్యంత విశేషం ఏమిటంటే, ఎటువంటి న్యాయవాది సహాయం లేకుండా పార్టీ--ఇన్--పర్సన్‌గా ఒక జర్నలిస్టే స్వయంగా హైకోర్టులో వాదనలు వినిపించడం. జర్నలిస్టుల సమస్యలను ప్రత్యక్షంగా అనుభవించిన వ్యక్తిగా నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ తరఫున జనరల్ సెక్రటరీ కోర్టు ముందు వివిధ చట్టపరమైన అంశాలను వివరించారు. ఒక జర్నలిస్టు నేరుగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ ముందు నిలబడి జర్నలిస్టుల సమస్యలను వినిపించడం జర్నలిస్టుల వృత్తి గౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



### » రిజిస్ట్రేషన్ కోసం చేసిన పోరాటం

ఈ కేసు హైకోర్టులో నమోదు కావడానికి కూడా పలు సవాళ్లు ఎదురయ్యాయని సంఘం తెలిపింది. పిటిషన్ దాఖలు చేసిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పలు సాంకేతిక అంశాలపై వివరణలు ఇవ్వాల్సి రావడంతో రిజిస్ట్రీ కార్యాలయాన్ని పలుమార్లు సంప్రదించాల్సి వచ్చిందని తెలిపారు. సవరణలు చేసి మళ్లీ సమర్పించడం, అవసరమైన పత్రాలను అందించడం వంటి ప్రక్రియల అనంతరం చివరకు ఈ కేసు డబ్ల్యు పి నంబర్ .6623/2026గా నమోదు అయ్యింది.

### » సింగిల్ బెంచ్ నుంచి డివిజన్ బెంచ్ వరకు

మొదట ఈ కేసు సింగిల్ బెంచ్ ముందు విచారణకు వచ్చింది. ప్రాథమిక వాదనలు వినిపించిన అనంతరం సరైన బెంచ్ ముందు విచారణ జరగాలని కోర్టు సూచించింది. దీని తర్వాత ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఈ కేసును డివిజన్ బెంచ్కు బదిలీ చేశారు. దీంతో ఇప్పుడు ఈ కేసు చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు విచారణకు రావడం జర్నలిస్టు వర్గాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది.

### » భవిష్యత్తు తరాల కోసం పోరాటం

ప్రస్తుతం రాష్ట్రంలో అక్రిడేషన్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఈ కేసు కేవలం ప్రస్తుత అక్రిడేషన్ల కోసం మాత్రమే కాదని సంఘం పేర్కొంది. అక్రిడేషన్‌ను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్ లేదా ఇతర పరిమితులతో అనుసంధానం చేయడం భవిష్యత్తులో కూడా చిన్న పత్రికలు, స్వతంత్ర జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని వారు తెలిపారు. అందువల్ల భవిష్యత్తులో వచ్చే ప్రతి అక్రిడేషన్ నోటిఫికేషన్‌లో జర్నలిస్టులకు సమాన అవకాశాలు కల్పించే విధంగా స్పష్టమైన చట్టబద్ధమైన విధానం ఉండాలనే లక్ష్యంతో ఈ పోరాటం కొనసాగుతోందని సంఘం పేర్కొంది.

### » చరిత్రలో నిలిచే పోరాటం

పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక చారిత్రాత్మక తీర్పులు గతంలో వచ్చినట్లే, జర్నలిస్టుల వృత్తిపరమైన గుర్తింపు, సమాన అవకాశాల కోసం జరుగుతున్న ఈ న్యాయపోరాటం కూడా భవిష్యత్తులో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవవచ్చని మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.
ఈ కేసులో వచ్చే తుది తీర్పు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉందని కూడా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### » "మన సమస్యలను మనమే పోరాడాలి"

జర్నలిస్టుల సమస్యలను ఎవరైనా పరిష్కరిస్తారనే ఆశతో ఎదురు చూడకుండా మన సమస్యలను మనమే పోరాడుకొని సాధించాలి అనే సంకల్పంతో ఈ పోరాటం ప్రారంభమైందని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నారా ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బండి సురేంద్రబాబు తెలిపారు..
ఎవరూ ముందుకు రాని పరిస్థితిలో కూడా జర్నలిస్టుల హక్కుల కోసం హైకోర్టు తలుపులు తట్టడం ఈ సంఘం సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది.

### » ఎందుకు ఈ కేసు కీలకం?

ఈ కేసు ప్రభావం కేవలం ఒక సంఘానికి మాత్రమే పరిమితం కావడం లేదు. ఇది ముఖ్యంగా ప్రభావితం చేసే వర్గాలు: చిన్న సర్క్యులేషన్ పత్రికలు, గ్రామీణ జర్నలిస్టులు, స్వతంత్ర మీడియా ప్రతినిధులు.. అక్రిడేషన్ విధానం, ప్రభుత్వ ప్రకటనల పంపిణీ విధానం మరియు మీడియా స్వేచ్ఛ వంటి అంశాలపై ఈ కేసు భవిష్యత్తులో కీలక ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### » జర్నలిస్టుల ఐక్యత అవసరం

నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నారా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కుల కోసం ఈ న్యాయపోరాటం కొనసాగుతోందని సంఘం తెలిపింది. న్యాయం సాధించే వరకు ఈ పోరాటం ఆగబోదని వారు స్పష్టం చేశారు. జర్నలిస్టుల వృత్తిపరమైన స్వాభిమానం సమాన అవకాశాల కోసం జరుగుతున్న ఈ పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల మద్దతు అవసరమని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ నారా పిలుపునిచ్చింది.

# ఫ్యాషన్ డిజైనింగ్ లో ఉచిత టైలరింగ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం




**భారతీయ వెలుగు, కూకట్ పల్లి, మార్చి 13:**
నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ కూకట్ పల్లి ఆధ్వర్యంలో మహిళలకు 15 రోజుల ఉచిత టైలరింగ్ కోర్సు నిర్వహిస్తున్నట్లు కూకట్ పల్లి బ్రాంచ్ డైరెక్టర్ దీపిక తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కలిగిన ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల పట్ల మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఇటువంటి వృత్తి విద్యా కోర్సుల ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.సంస్థ మంచి ఉద్దేశంతో మహిళలకు ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్ రంగంలో అవగాహన కల్పించేందుకు 15 రోజుల ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోర్స్ పూర్తి చేసిన అనంతరం సర్టిఫికెట్స్ ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు . ఈ కోర్సులో రోజుకు 3 గంటల శిక్షణ అందించబడుతుందని చెప్పారు. ఈ శిక్షణలో రోజుకు రెండు బ్యాచ్ లు ఉంటాయి: మొదటి బ్యాచ్: ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రెండవ బ్యాచ్: మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. ఈ నెల 16వ తేదీ నుండిశిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. టైలరింగ్ నేర్చుకోవాలనుకునే ఆసక్తి గల మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం సెల్: 9573909009/
9030610055 నంబర్ లలో సంప్రదించండి.

# హోటల్ కి వెళ్తున్నారా...?

**– టిఫిన్ బిల్లుతో పాటు గ్యాస్ బిల్లు కట్టాల్సిందే..!**
**– సరి కొత్త వ్యాపారం**

**భారతీయ వెలుగు చెన్నై**
హోటల్ బిల్లులో కొత్త ట్విస్ట్.. టిఫిన్‌తో పాటు గ్యాస్ ఛార్జీలు కూడా! చెన్నైలో ధరల పెరుగుదల కొత్త పుంతలు తొక్కుతోంది. నిన్న ఉదయం 8:30 గంటల సమయంలో ఒక కస్టమర్ టిఫిన్ చేసి బిల్లు చూసి కంగుతిన్నాడు. అందులో టిఫిన్ ధరల కింద ' గ్యాస్ యూజింగ్ చెల్లింపులు అవును 9–52 పైసలు పేరుతో అదనపు మొత్తాన్ని వసూలు చేశారు."మేము హోటల్‌కు వచ్చేదే వండిన ఆహారం తినడానికి, మళ్ళీ వంట గ్యాస్ ఖర్చు విడిగా కట్టాలా?" అని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.ఇలా గ్యాస్ ఛార్జీలు వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధమని వినియోగదారుల సంఘాలు మండిపడుతున్నాయి.


Geeraas Restaurant
NA, 1, THIRUVENKADANAGAR,
MGR SALAI
PERUNGUDICHENNAI,
Chennai-600096,
GSTIN: 33AQKPS9190229
PH: 8124499888

Name:

Date: 12/03/26 08:32 | Dine In: D10
Cashier: biller | Bill No.: 57833
Token No.: 28

| Item | Qty. | Price | Amount |
|---|---|---|---|
| Idly (2 Pcs) | 1 | 33.33 | 33.33 |
| Medhu Vadai | 1 | 33.33 | 33.33 |
| Gas | 1 | 9.52 | 9.52 |

Total Qty: 3 Sub Total 76.18
CGST@2.5 2.5% 1.90
SGST@2.5 2.5% 1.90
Round off +0.02
Grand Total ₹80.00
Thank You...!!!& Visit Again...!!!

# పరీక్షల వేళ ధర్నాలు రాస్తారోకోలు బంద్.. డిసిపి కవిత...!!




**భారతీయ వెలుగు హైదరాబాద్**
పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు – – సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత ఆదేశాలు జారీ చేశారు.పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని సెంట్రల్ డీసీపీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 64,వరంగల్ 47, జనగామ 39) రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని డీసీపీ తెలిపారు.పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.

» **సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.**

పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని డీసీపీ ఆదేశించారు.
ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపీ హెచ్చరించారు

# తెలంగాణలో రేపటి నుంచే టెన్త్ పరీక్షలు..

### » 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి నో...



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ విద్యా సంవత్సరం మొత్తం 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, వారి కోసం విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది.పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, కేవలం ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో ఉదయం 9.35 గంటల వరకు మాత్రమే విద్యార్థులను హాలులోకి అనుమతిస్తామని అధికారులు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆఖరి నిమిషం రద్దీని మరియు ఒత్తిడిని నివారించడానికి విద్యార్థులు కనీసం అరగంట ముందే, అంటే ఉదయం 9.00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన విద్యాశాఖ, మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉండేందుకు సిట్టింగ్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో ప్రధానోపాధ్యాయుడితో అటెస్టేషన్ చేయించుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని కేంద్రాలలో తాగునీరు మరియు ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను సిద్ధం చేశారు. నిమిషం ఆలస్యం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు




**భారతీయ వెలుగు,హైదరాబాద్, మార్చి 13:**
తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గుమ్మడి క్రాంతి ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణగూడ చౌరస్తా లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా విద్యార్థి నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి కవితక్క జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మడి క్రాంతి మాట్లాడుతూ ఉద్యమ నేత తెలంగాణ సాంస్కృతిక విలువలను ప్రపంచానికి పరిచయం చేయడంలో కవితక్క చేసిన కృషి అభినందనీయమని అన్నారు. మహిళా సాధికారత, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తున్నారని తెలిపారు. అక్క నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో తెలంగాణ ప్రజల ఆశీస్సుల తో మునుముందు ఎన్నో గొప్ప శిఖరాలను అలంకరించాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 14, 2026

# బసవతారకం ఇండోనేషియా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కేపిహెచ్బి కాలనీ ఐదవ పేజ్ 9 యార్డ్స్ వస్త్రాలయంలో మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది స్త్రీ పురుషులు వచ్చి స్క్రీనింగ్ చేయించుకోవడం జరిగింది ఇలాంటి ప్రజా హితమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన 9 యార్డ్ యజమాని లక్ష్మణ్ కు సాయిబాబు చౌదరి కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలో క్యాన్సర్ మహమ్మారి పెరుగుతుందని, ప్లాస్టిక్ ఆధారిత ఆహారాన్ని ప్రజలు ఎక్కువగా తీసుకుంటున్నారని దానివల్ల క్యాన్సర్ రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్యాన్సర్ భయముతో కాకుండా బాధ్యతతో స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా ఈ క్యాన్సర్ ని అరికట్టవచ్చని మందలపు సాయిబాబు చౌదరి తెలియజేశారు. అదే విధంగా శనివారం నాడు గోపాల్ నగర్ వెస్టన్ ఫీల్డ్ స్కూల్లో ఉదయం 9 గంటల నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయబడుతుందని తెలియజేశారు. ప్రజలకు బసవతారకం హాస్పటల్ యాజమాన్యం నందమూరి బాలకృష్ణ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మణ్, డాక్టర్ బిందు, శ్రవణ్ కుమారి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అబ్దుల్, డాక్టర్ అభిబ, లైన్స్ రేఖ, సత్య, రత్నాకర్, నవీన్, త్రినాధ్, వీరన్న బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత కొత్త పార్టీ

- మే నెలలో ప్రారంభం
- దానికంటే ముందు రాష్ట్ర పర్యటనలు
- కాలేజీ, వర్సిటీ విద్యార్థులతో మాటా మంతీ
- యువకులకె ఎక్కువ సీట్లు
- ఎన్టీఆర్, జయలలిత ఫార్ములా...!
- ప్రణాళిక, అజెండా ఖరారుపై మేధావులతో కసరత్తు



**గున్నాల అనిల్ రెడ్డి భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి**
టిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ బాధితురాలు, అటు పార్టీ నుండి ఇంటి నుండి నెట్టివేయబడిన సొంత కూతురు, జాగృతి వ్యవస్థాపక దళపతి కల్వకుంట్ల కవిత, కొత్త రాజకీయ పార్టీ ప్రారంభించనున్నారు... ఈ మేరకుఆమె మేధావులు, నిపుణులు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులతో గత కొద్ది రోజుల నుంచి చర్చలు జరుపుతున్నారు.
మాజీ సీఎం కెసిఆర్ హయాంలో లిక్కర్ స్కామ్ లో ఆరోపణలకు గురై జైలు జీవితం అనుభవించారు. చేసింది ఎవరో చేపిచ్చింది ఎవరో కానీ ఆమె నరకాన్ని చావి చూసింది. లిక్కర్ రాణిగా దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఆమెపై ప్రజానీకం దుమ్మెత్తి పోశాయి. అంతేకాదు పత్రికలు సోషల్ మీడియాలో కథనాలు మారు మ్రోగాయి . తాను ఎక్కడ తప్పు చేయలేదని వారించిన వినే పరిస్తితులు లేవు . సొంత వాలు ద్వేషించారు. జైలు జీవితం అనుభవించి వచ్చిన తర్వాత కూడా పుట్టింటి వారు ఆమెని ఓదార్చ లేదు. నిందించారు. తాను తప్పు చేయలేదు అని మొరపెట్టుకున్న వినలేదు. బిఆర్ఎస్ పార్టీ నుండి వెళ్లగొట్టారు. ఎక్కడ చెల్లించలేదు ధైర్యంగా నిలబడింది పోరుబాట పట్టింది. ప్రజలు నన్ను ఆదరిస్తారన్న ధైర్యం ఆమెలో కలిగింది. ఎక్కడ చూసినా ప్రజలు కవితను అక్కున చేర్చుకుంటున్నారు . ఇకపై పూర్తి స్థాయి రాజకీయ నాయకురాలీగా అవతారం ఎత్తనున్నారు. కొత్త రాజకీయ పార్టీ ప్రారంభించేందుకు సన్నా హాలు చేస్తున్నారు.
పార్టీ నుండి సస్పెండ్ అయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఆమెను దగ్గరకు తీసుకుంటారు అని కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని వదంతులు వచ్చాయి. తనతో ఎవరు మాట్లాడలేదని దానిని తిరస్కరించిన ఆమె. తర్వాత, రాష్ట్రంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు, ఆలోచనాపరుల వేదిక పేరుతో పర్యటనలు ప్రారంభించారు. నీటిపారుదల రంగ నిపుణులు, సామాజికవేత్తలతో కలసి ప్రాజెక్టులను సందర్శించి.. అందులోని లోపాలను, అవినీతిని మీడియా ద్వారా గత ప్రభుత్వం ఘనకార్యాన్ని తన సొంత తండ్రి అని కూడా చూడకుండా నిష్పక్షపాతంగా జరిగిన తీరును ప్రజల దృష్టికి తీసుకువస్తున్నారు.
అదే సమయంలో హయాంలో భారీ లబ్ధి పొందిన.. మాజీ మంత్రి హరీష్ రావు , అన్న కేటీఆర్ , కాంట్రాక్టర్ గత ప్రభుత్వాము నుంచి పొందుతున్న అనుచిత లబ్దిని ఎండగడుతూ పత్రికల్లో ఒక శక్తిగా వ్యక్తిగా నిలిచారు. ఆ కంపెనీలకు సర్కారు దొడ్డిదారిలో ఇచ్చిన బిల్లులను ప్రజల దృష్టికి తీసుకువస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం నిర్మించదలచిన ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ.. దానివల్ల వచ్చే నష్టాలు, ఖజానాపై పడే పెను భారాల గురించి గత కొద్దికాలంగా గళ మెత్తుతున్నారు. దీనితో చర్యలు సహజంగానే ప్రభుత్వ వ్యతిరేకవైఖరిని స్పష్టం చేస్తున్నారు.

# వివేకానంద నగర్ లో సునీత హోమ్ డేకార్ షాప్ ప్రారంభించిన వడ్డేపల్లి...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వివేకానంద నగర్ కాలనీలో సునీత హోమ్ డెకార్ షాప్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. నిర్వాకులు శ్రీధర్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుఈ కార్యక్రమంలో పాల్గొని షాప్‌ను ప్రారంభించి యజమానులకు శు భాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేశ్వరరావుని శ్రీధర్ వారి సతీమణి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం షాపులో లభించే వివిధ గృహ అలంకరణ వస్తువులను పరిశీలించిన రాజేశ్వరరావు వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారం నిర్వహించాలని సూచించారు.

# పోలీస్ శాఖలో కొత్త సాంకేతిక పరిజ్ఞానమ్ వినియోగం

- అన్ని స్థాయిలోని కంప్యూటర్ ఆపరేటర్స్ కు శిక్షణ
- జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:13,**
జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు డీటీసీ డీస్పీ శ్రీనివాసులు వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ) కాన్ఫరెన్స్ హాల్‌లో సీడీఆర్ /ఐపీడీఆర్ అనాలిసిస్‌పై ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సీసీటీఎన్ఎస్ పోలీస్ కానిస్టేబుళ్లు, సీఐ రైటర్లు, సడీపీఓ రైటర్లు కు ఆధునిక దర్యాప్తు విధానాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. శిక్షణలో భాగంగా సీడీఆర్ (కాల్ డీటెయిల్ రికార్డు) ఐపీడీఆర్ (ఇంటర్నెట్ ప్రోటోకాల్ డీటెయిల్ రికార్డు) విశ్లేషణ విధానాలు, నేర విచారణలో వీటి ప్రాధాన్యత, అనుమానితుల కాల్ డేటా విశ్లేషణ, ఇంటర్నెట్ వినియోగం ఆధారంగా నేరస్తులను గుర్తించే పద్ధతులు వంటి అంశాలపై సమగ్రంగా వివరించారు. అలాగే ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కేసుల దర్యాప్తును వేగవంతంగా ఖచ్చితంగా ఎలా నిర్వహించాలి, అనే విషయాలపై కూడా సిబ్బందికి ప్రాక్టికల్ కేస్ స్టడీస్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ, నేటి కాలంలో నేరాలు ఎక్కువగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధారంగా చేసుకుని జరుగుతున్నందున పోలీస్ సిబ్బంది కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. సీడీఆర్ ఐపీడీఆర్ విశ్లేషణ వంటి పద్ధతులు నేరస్తులను త్వరగా గుర్తించడానికి కేసులను త్వరితగతిన ఛేదించడానికి ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుని దర్యాప్తు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని, ఈ విధమైన శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి జానయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, మోమిన్ పేట్ ఇన్స్పెక్టర్ వెంకట్ , ఐటిసిటి ఎస్ఐ మీనాక్షి , నవాబ్ పేట్ ఎస్ఐ పుడ్లిక్ లు, ఐటిసిటి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుంది.. టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈద్ కా తోఫా కానుకను శుక్రవారం మోతీనగర్ బబ్బుగూడలోని ముస్లిం మహిళలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుత వాతావరణంలో ప్రజల అందరితో కలిసి రంజాన్ ఉత్సవాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, మజీద్ కమిటీ సభ్యులు, ఇమ్రాన్, ఇస్మాయిల్, సలీం, నయీం, బకరం బుచ్చయ్య, సుదాకర్ రెడ్డి, సలీం, రాజేష్, శ్రీను, ఇర్ఫాన్, వసీం, గోపాల్ చౌదరి, కమ్మర్ ఉద్దీన్, ఆనంద్ రెడ్డి, కోటిరెడ్డి, గోపాల్ చౌదరి వెంకటేష్ గౌడ్, షకీర్, రంగప్ప, కురువ రాజు, ప్రసాద్, శివ, సాథ్విక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట పనుల పరిశీలన...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కెపిహెచ్బి కాలనీ 7వ ఫేస్ లోని శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా స్థానికంగా జరుగుతున్న పనులను కూకట్పల్లి పట్టాభి రామచంద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. శ్రీనివాసరావు (తులసి) పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా కోరుతూ ఆలయ కమిటీ వారు బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. శ్రీనివాసరావుని ఆహ్వానించారు. కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కాలనీ 7 పేజ్ లో నిర్మించబడిన దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల 23వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మర్యాద అశోక్, ప్రధాన కార్యదర్శి ఏ. పంచ గంగేశ్వర్, వి.వి. సుబ్బారావు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు నెలసరి సెలవులతో సమస్య వారికి ఎవ్వరూ ఉద్యోగాలివ్వరేమో

- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అనుమానం

**న్యూఢిల్లీ,మార్చి13**
మహిళలకు తప్పనిసరిగా నెలసరి సెలవులు ఇస్తే, దాని వల్ల మహిళలకే సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ బహిష్టు సమయంలో మహిళలకు లీవులు తప్పనిసరిగా ఇవ్వాలన్న చట్టాన్ని అమలు చేస్తే దాని వల్ల ఎవరు కూడా మహిళలను ఉద్యోగంలోకి తీసుకోరేమో అని సీజేఐ పేర్కొన్నారు. అలాంటి చట్టాలు తయారు చేయడం వల్ల పనిచేస్తున్న మహిళల్లో మానసికమైన భయాందోళనలు కలిగే అవకాశాలు ఉన్నట్లు కోర్టు తెలిపింది. పురుషుల కన్నా తాము తక్కువ అన్న భావన వారిలో కలుగుతుందని సీజే తెలిపారు. మహిళలకు నెలసరి సమయంలో కచ్చితంగా లీవులు ఇవ్వాలన్న చట్టాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలని న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి తన పిటీషన్‌లో కోరారు. ఈ నేపథ్యంలో ఇవాళ విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం.. అలాంటి చట్టాలతో మహిళలకే సమస్య వస్తుందని పేర్కొన్నది.
రుతుక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, భిన్నమైన రీతిలో ఆ అంశాలపై సెన్సిటైజ్ చేయాలని, కానీ నెలసరి లీవులను తప్పనిసరి చేస్తూ చట్టాలను రూపొందిస్తే, అప్పుడు మహిళలను ఎవరూ ఉద్యోగంలో నియమించుకోలేరని సీజేఐ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం పిటీషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే వ్యక్తుల మైండ్‌సెట్ మీకు తెలియదని, ఇలాంటి చట్టాలు చేస్తే, వాళ్లు మహిళలను రిక్రూట్ చేసుకోరని సీజే తన తీర్పులో అన్నారు. విద్యార్థినులైనా వర్కింగ్ ప్రొఫెషనల్స్
అయినా .. నెలసరి సమయంలో మహిళలకు లీవులు ఇవ్వాలని పిటీషనర్ కోరారు. అయితే ఇలాంటి అభ్యర్థనల వల్ల భయాందోళనలు పెరుగుతాయని చీఫ్ జస్టిస్ అన్నారు. మహిళలను బలహీనులుగా చూస్తారని, నెలసరి వల్ల వారికి ఏదో చెడు జరుగుతుందని భావిస్తారన్నారు. సీనియర్ అడ్వకేట్ ఎంఆర్ షాంషాద్ మాట్లాడుతూ.. 2013లో కేరళ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని గుర్తు చేశారు. అన్ని వర్సిటీలకు చెందిన మహిళా విద్యార్థినులకు నెలసరి లీవులు మంజూరీ చేసిందని, సీఎం పినరయి విజయన్ సర్కారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ప్రైవేటు కంపెనీలు కూడా ఇలాంటి సడలింపులు ఇచ్చినట్లు అడ్వకేట్ షంషాద్ తెలిపారు. అయితే ఈ అంశంపై చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. అవన్నీ ఆ క్షణం తీసుకున్న నిర్ణయాలని, ఒకవేళ తప్పనిసరి చేస్తూ చట్టాన్ని రూపొందిస్తే, అప్పుడు మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని అన్నారు. న్యాయవ్యవస్థలో కానీ, గవర్నమెంట్ ఉద్యోగాల్లో కానీ వాళ్లను తీసుకోరన్నారు. వాళ్ల కెరీర్ ముగుస్తుందని, ఇంటి వద్దే కూర్చోవాలని అంటారన్నారు.

# ఘనంగా శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని శిల్ప బృందావనంలో గల శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.

# ఆకలిగా ఉందని పకోడి తెమ్మన్న భార్య

- తీసుకుని వచ్చే సరికి ప్రియుడితో ఉడాయింపు
- యూపిలో అరుదైన ఘటన

భర్తను పకోడి తెమ్మనిచెప్పి పంపిన భార్య అతను తిరిగి వచ్చేసరికి ప్రియుడితో జంప్ అయ్యింది. ఉత్తరప్రదేశ్÷-లో ఈ ఘటన జరిగింది. పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.
ఇటీవలే పెళ్లయిన ఈ యువ జంట బస్సులో బస్టాండ్‌కు చేరుకున్నారు. మరో బస్సు ఎక్కేందుకు వేచి ఉన్నారు. తనకు ఆకలిగా ఉన్నదని పకోడీలు తీసుకురావాలని భర్తకు భార్య చెప్పింది. అతడు కొని తెచ్చేసరికి మరో వ్యక్తితో ఆమె పారిపోయింది. దీంతో భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు చేశాడు. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అమ్రోహా జిల్లాకు చెందిన ప్రీతమ్ సింగ్‌కు రాంపూర్ జిల్లాకు చెందిన 18 ఏళ్ల రిమ్‌జిమ్‌తో గత ఏడాది డిసెంబర్ 1న పెళ్లి జరిగింది. ఇటీవల హోలీ పండగ కోసం ఆమె తన పుట్టింటికి వెళ్లింది. కాగా, భార్యను ఇంటికి తీసుకెళ్లేందుకు ప్రీతమ్ సింగ్ అత్తవారింటికి వెళ్లాడు. మార్చి 9న భార్య రిమ్‌జిమ్‌తో కలిసి బస్సులో ప్రయాణించాడు. మరో బస్సు మారేందుకు బిలారి బస్టాండ్ వద్ద వారు దిగారు. తమ ఊరు వెళ్లే బస్సు కోసం వేచి ఉన్నారు.మరోవైపు తనకు ఆకలిగా ఉన్నదని, వేడివేడి పకోడీలు తీసుకురమ్మని భర్త ప్రీతమ్ సింగ్‌కు భార్య రిమ్‌జిమ్ చెప్పింది. దీంతో బస్టాండ్ చివరలో ఉన్న షాపు వద్దకు అతడు వెళ్లాడు. పకోడీలు కొని తిరిగి వచ్చేసరికి భార్య కనిపించలేదు. మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉండటంతో ఆందోళన చెందాడు. ఆమె కోసం బస్టాండ్ అంతా వెతికాడు. అక్కడున్న వారిని ఆరా తీశాడు. ఒక వ్యక్తితో కలిసి భార్య వెళ్లినట్లు తెలుసుకున్నాడు కాగా, ఆందోళన చెందిన ప్రీతమ్ సింగ్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. భార్య అదృశ్యంపై ఫిర్యాదు చేశాడు. ఆమె గ్రామానికి చెందిన యువకుడితో కలిసి పారిపోయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశాడు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. రిమ్‌జిమ్ మొబైల్ ఫోన్ ట్రాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. బస్టాండ్ పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 14, 2026

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

- రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి...
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**భారతీయ వెలుగుప్రతినిధి గోదావరిఖని మార్చి 13:** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగం--అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పోలీస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీపీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న అపారమైన శక్తిని సరైన దిశలో వినియోగించుకోవాలని తెలిపారు. యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం, శక్తిని క్రీడలు, చదువు, సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ వయసులో శారీరకంగా, మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని, ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం--అనర్థాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పట్టణంలోనిడబుల్ బెడ్రూం ఇల్లు నిరుపేదలకు అందించాలి కౌన్సిలర్ శీలం శ్రీనివాస్





**భారతీయ వెలుగుప్రతినిధి జమ్మికుంట మార్చి 13** కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ పరిధికి చెందిన 27వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ పాల్గొని పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో జమ్మికుంట పట్టణ అభివృద్ధి దృష్ట్యా మొత్తం 500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. అందులో కస్తూర్బా స్కూల్ సమీపంలో 256 ఇళ్లు, ధర్మారం ప్రాంతంలో 144 ఇళ్లు, మారుతీనగర్‌లో 100 ఇళ్లు నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ వివిధ కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయి ఇప్పటికీ పూర్తి కాలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం అనేక పేద కుటుంబాలు సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో లేదా తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగిస్తున్నాయని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఈ అసంపూర్ణంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం తాజాగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి లబ్ధిదారులకు సుమారు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్న నేపథ్యంలో, ఇదే విధంగా ఇప్పటికే నిర్మాణ దశలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయడానికి కూడా రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించాలని శీలం శ్రీనివాస్ సూచించారు.

అలాగే జమ్మికుంట పట్టణంలో ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ ఇళ్లను కేటాయించి వారికి స్థిరమైన నివాసం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఈ విషయాన్ని తెలియజేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, పట్టణాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు సూచించారు.

ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్, ములుగు ప్రశాంత్ కుమార్ వైస్ చైర్మన్, ముంతాజ్‌అలీ జావేద్ మున్సిపల్ కమిషనర్, మహమ్మద్ అయాజ్ వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు.

# జమ్మికుంటలో విషాదం: రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై నుంచి దూకి యువకుడు మృతి





**భారతీయ వెలుగుప్రతినిధి జమ్మికుంట, మార్చి 13:** జమ్మికుంట పట్టణంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. జమ్మికుంట రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నుండి కింద పడిపోవడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.

పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, హుజూరాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామానికి చెందిన రామ్ రుక్కమ్మ (50) భర్త చంద్రయ్య శుక్రవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు 30 సంవత్సరాల క్రితం కుటుంబం బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లి అక్కడే నివసిస్తూ వచ్చిందని ఆమె తెలిపారు. రుక్కమ్మకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వారిలో పెద్ద కుమారుడు రామ్ శివరాజ్ (31) పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు.

గత నాలుగు సంవత్సరాలుగా మద్యానికి బానిసై పనిచేసిన డబ్బులను తాగుడుకే ఖర్చు చేస్తూ వస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో సుమారు ఆరు నెలల క్రితం హైదరాబాద్ నుండి వచ్చి హుజూరాబాద్ ప్రాంతంలో తన బావబిడ్డ అయిన అల్కపల్లి జయ భర్త రాజు ఇంటి వద్ద నివసిస్తూ ఉన్నాడు.

ఈ క్రమంలో మార్చి 12వ తేదీ మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన శివరాజ్, జమ్మికుంట పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపైకి వెళ్లి అక్కడి నుండి కింద పడిపోయాడు. ఈ ఘటనలో అతనికి తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఈ ఘటనపై మృతుడి తల్లి రామ్ రుక్కమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఘటనకు గల పూర్తి కారణాలు తెలుసుకునేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సంఘటనతో మృతుడి కుటుంబంలో విషాదం నెలకొంది. స్థానికులు మృతుడి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

# పదో తరగతి విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు -- 7వ వార్డు కౌన్సిలర్ ఫెరోజ్



**భారతీయ వెలుగుప్రతినిధి, జమ్మికుంట:13** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డు కౌన్సిలర్ ఫెరోజ్ రేపటి నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం, ఆందోళనలకు లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొవాలని సూచించారు. ఇప్పటివరకు సంవత్సరం పొడవునా చేసిన కృషిని గుర్తుంచుకొని ప్రశాంతమైన మనసుతో పరీక్షలకు హాజరవాలని కోరారు.

పరీక్షలు జీవితంలో ఒక ముఖ్యమైన దశ అయినప్పటికీ, అవి భయపడాల్సిన విషయం కాదని, సరైన ప్రణాళికతో మరియు ఏకాగ్రతతో చదివితే ప్రతి విద్యార్థి మంచి ఫలితాలను సాధించగలడని ఆయన తెలిపారు. ప్రతి ప్రశ్నను జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయడం, సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సూచించారు. విద్యార్థులు తమపై నమ్మకం ఉంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, గురువులు చెప్పిన సూచనలను పాటిస్తూ పరీక్షలను రాయాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహిస్తూ వారికి ధైర్యం చెప్పాలని సూచించారు. విద్యార్థులపై అనవసర ఒత్తిడి లేకుండా వారికి సహకారం అందించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ముఖ్యమైన దశ అని, ఈ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ కుటుంబానికి, గురువులకు మరియు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా జమ్మికుంట పట్టణానికి చెందిన విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో వారు వివిధ రంగాల్లో రాణించి సమాజానికి సేవ చేయాలని కోరుకున్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ కౌన్సిలర్ ఫెరోజ్ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు విజయవంతంగా పరీక్షలు రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది



**భారతీయ వెలుగుప్రతినిధి వేములవాడ** తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.

# కాలువల్లో పూడికతీత పనులను పూర్తి చేయాలి

- నగర మేయర్ మహంకాళి స్వామి



**భారతీయ వెలుగుప్రతినిధి గోదావరిఖని మార్చి 13:** వరద నీటి కాలువల్లో పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తీరుస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను పరిశీలించడానికి శుక్రవారం తెల్లవారుఝామున్నే 3, 48, 49 డివిజన్లలో పర్యటించి మురుగు నీటి కాలువలను పరిశీలించారు. సాయిలీల హోటల్ ప్రక్క నుండి ప్రవహిస్తున్న మురుగు నీటి కాలువలో చేపట్టిన పూడిక తీత పనులను పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాలువ నిర్మించకపోవడం, పది సంవత్సరాలుగా సరిగా పూడిక తీయకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి పరిసరప్రాంత వాసులు భరించలేని దుర్గంధంతోపాటు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మల్కాపూర్ శివారు లో నిర్మిస్తున్న సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నుండి టీచర్స్ కాలనీ వరకు వరద నీటి కాలువ కాంక్రీట్ నిర్మాణం చేపట్టి ఒక్క నీటి చుక్క కూడా నిలిచిపోకుండా సాఫీ గా ప్రవహించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నగరంలోని అన్ని ప్రదాన కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ సంధర్భంగా ఆయన స్వయంగా జెసిబి యంత్రాన్ని ఆపరేట్ చేసి ముళ్ళ పొదలు, పిచ్చి చెట్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్ లతో పాటు డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, టిపిఎస్ నవీన్, వార్డు అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# శాత్రాజ్ పల్లి ఇందిరానగర్ అంగన్వాడి స్కూల్లో అక్షరాభ్యాసం

**పాల్గొన్న కౌన్సిలర్ గుడిసె సంతోష కరుణాకర్**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు శాత్రాజ్ పల్లి ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మూడో వార్డు కౌన్సిలర్ గుడిసె సంతోష కరుణాకర్ ను అంగన్వాడి టీచర్ గుడిసె పద్మ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

- భక్తుల పట్ల మర్యాదగా ఉండాలని ప్రతిజ్ఞ
- ట్రాఫిక్ సిఐ మోడెం సురేష్



**భారతీయ వెలుగుప్రతినిధి వేములవాడ** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణంలోని తిప్పపూర్ బస్టాండ్ వద్ద గల మండల ఆటో డ్రైవర్ల యూనియన్ పాయింట్ వద్ద శుక్రవారం ట్రాఫిక్ సీఐ మోడెం సురేష్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడకు వచ్చే భక్తుల పట్ల ఆటో డ్రైవర్లు మర్యాదగా వ్యవహరించాలని, వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్‌నెస్ వంటి అన్ని పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సీఐ సూచించారు. అలాగే ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించి జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. మోటారు వాహన చట్టంలోని నియమాలను పాటిస్తూ భక్తులతో క్రమశిక్షణగా, మర్యాదగా ఉండాలని ట్రాఫిక్ సీఐ ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు, ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు 200 మంది ఆటో డ్రైవర్లు సమావేశంలో పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 14, 2026

# శ్రీ గట్టు మల్లికార్జున స్వామి గంగస్నానం -- భక్తి భావంతో నిర్వహించిన ఒగ్గు పూజలు

**భారతీయ వెలుగుప్రతినిధి ఇల్లందకుంట మార్చి 13**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం రాచపల్లి, మల్లన్నపల్లి గ్రామాలలో స్వయంభూగా వెలసిన శ్రీ గట్టు మల్లికార్జున స్వామివారి గంగస్నానం కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.





పురాతన కాలం నుండి కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరం స్వామివారికి గంగస్నానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఒగ్గు పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గంగపట్నం వేయడం ద్వారా స్వామివారిని పార్థించారు. ముందుగా కాళేశ్వరం నుండి పవిత్ర గంగజలాన్ని తీసుకువచ్చి భక్తుల సమక్షంలో స్వామివారికి గంగస్నానం చేయించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక అర్చనలు, హారతులు నిర్వహించారు.

గంగస్నానం అనంతరం ఒగ్గు పూజారులు సంప్రదాయబద్ధంగా గంగపట్నం వేయడం జరిగింది. ఈ సందర్భంగా డోలు, తాళాలు, ఒగ్గు వాయిద్యాల నడుమ పూజలు నిర్వహించడంతో గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. భక్తులు "మల్లన్న స్వామి శరణం" అంటూ జైకారాలు పలుకుతూ స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనేక మంది భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

గ్రామ పెద్దలు మాట్లాడుతూ, శ్రీ గట్టు మల్లికార్జున స్వామి గ్రామ ప్రజల ఆరాధ్యదైవమని, స్వామివారి కటాక్షంతో గ్రామంలో శాంతి సౌఖ్యాలు నెలకొంటాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ గంగస్నానం కార్యక్రమాన్ని గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి కోమల – – శ్రీనివాస్ దాతలుగా ముందుకు వచ్చి నిర్వహించారు. కాళేశ్వరం నుండి స్వామివారి గంగస్నానం కోసం రవాణా ఖర్చులు, భోజన ఏర్పాట్లను వారు భరించడం జరిగింది. అలాగే వాహన దాతగా బెల్లం హరీష్ సహకారం అందించారు. వారి ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

కార్యక్రమంలో ఒగ్గు పూజారులు మల్లేష్, నాగరాజు సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. అలాగే మల్లన్నపల్లి ఉపసర్పంచ్ కనికూల తిరుపతి పాల్గొని భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపట్నం దాత వేముల అనిల్ రెడ్డి, కలాలి రాంరెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, ముడుపు బాపిరెడ్డి, వేముల ఆది రెడ్డి, సాదుల చిన్న సాంబయ్య, సాదుల రాజు, మాదాసు సదయ్య, కనుకుల అశోక్, బుద్ధార్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంతేకాకుండా భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా నిర్వహించారు. భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని గ్రామానికి సుభిక్షం, శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమం అంతటా భక్తులు భక్తి భావంతో పాల్గొని స్వామివారికి మంగళహారతులు ఇచ్చారు.

గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు సహకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, శ్రీ గట్టు మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం మరింత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సంకల్పించారు.

ఈ విధంగా రాచపల్లి, మల్లన్నపల్లి గ్రామాలలో శ్రీ గట్టు మల్లికార్జున స్వామి గంగస్నానం కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం రూ.18 లక్షల మోసం




– ఇద్దరి అరెస్ట్, రిమాండ్ – వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్

**భారతీయ వెలుగుప్రతినిధి వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం రూ.18 లక్షలకు పైగా మోసం చేసిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గంగాధర మండలం ఓద్యారం గ్రామానికి చెందిన సత్పది సాయితరుణ్ (27) పూజారిగా పని చేస్తూ బెట్టింగ్‌కు అలవాటు పడి వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ చెన్నమాధవుని రామరాజును నమ్మించి అతని ఫోన్‌పే, పేటీఎం ఖాతాల ద్వారా విడతల వారీగా రూ.18,46,885 తీసుకున్నాడు. ఆ డబ్బును ఇల్లంతకుంట మండలం నరసక్కపేటకు చెందిన ధామేర హరీష్ ఖాతాకు పంపించి బెట్టింగ్ యాప్‌లో పెట్టుబడులు పెట్టినట్లు సీఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితులైన సాయితరుణ్, హరీష్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.80 వేల నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి ఎస్సై రమాకాంత్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టేబుల్ టెన్నిస్ను ప్రారంభించిన సర్పంచ్ ఆదర్శ్ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య

**భారతీయ వెలుగువెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చి 13**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనిపిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో టేబుల్ టెన్నిస్ను వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ఆదర్శ్ ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని. వారు తెలియజేశారుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆదర్శ్ మాట్లాడుతూ వెల్దుర్తి లోని పీఎం శ్రీ పాఠశాలలో వచ్చిన నిధులను సద్వినియోగం చేస్తూ అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్మించాలని యోగ, కరాటే, సంగీతం, స్కౌట్స్ అండ్ గైడ్స్, అలాగే ఈరోజు ప్రారంభించిన టేబుల్ టెన్నిస్ విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు పాఠశాలప్రధానోపాధ్యాయు లు సాంబయ్య వారి తోటి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగిందని . అలాగే విద్యార్థులందరూ కూడా ఈ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత వెల్దుర్తి లో చదివి నా విద్యార్థి విద్యార్థులు ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య సిబ్బంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తమ బిడ్డలుగా చూసుకుంటూ వారికి చెప్పినటువంటి పాఠ్యాంశాల వాళ్లని వెల్దుర్తి పాఠశాలకు జిల్లాలోని ఎంతో మంచి గుర్తింపు వచ్చిందని శనివారం నుండి జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు కూడా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు సరైన సమయాలలో



పరీక్ష కేంద్రానికి వచ్చి ఎటువంటి భయభ్రాంతులకు గురి చెందకుండా ధైర్యంగా పదవ తరగతి పరీక్షలు రాయాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాలప్రధానోపాధ్యాయలు సాంబయ్య మాట్లాడుతూ మన పాఠశాలలో టేబుల్ టెన్నిస్ ప్రారంభించడం హర్షించదగ్గ విషయమని తెలియజేస్తూ టేబుల్ టెన్నిస్ ఆడటం వల్ల మన శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని చెప్పవచ్చు. ఈ ఆటలో నైపుణ్యం సంపాదించడం ద్వారా జాతీయ స్థాయిలో మన పాఠశాలకు గుర్తింపు తెచ్చే అవకాశం ఉంది. కాబట్టి విద్యార్థులందరూ ఈ ఆటలో పాల్గొనిఆడుతూఆనందించాలనివెల్దుర్తి ప్రజా నాయకులు అధికారులు మాతో సహకరిస్తే మరింత మన పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగానే మేము మా తోటి మిత్ర బృందం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తామని విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం కూడా మాకు ఎంతో అవసరం అని ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తులో ఎంతో ఉన్నత శిఖరాలకు వెళ్లాలని విధంగానే మా ఉపాధ్యాయులు మెరుగైన పాఠాలు చెప్పడమే కాకుండా ప్రతి ఒక్క విద్యార్థి ఎలా చదువుతుండు అనేది గమనిస్తూ వారు పాఠశాల అంశాన్ని వివరంగా చెప్పడం జరుగుతుందని ఆయన తెలియజేశారు తాను వచ్చిన పదవి కాలం అవసరం పాఠశాలకు ఎంతో మంచు పేరు తేవడానికి కారణం కూడా మా తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారి సహకారం వల్లనే నేడు మనకు మన పాఠశాలకు జిల్లాలో ఎంతో మంచి పేరు వచ్చిందని రానున్న రోజుల్లో కూడా ఇలా అండగా ముందుకు వెళుతూ మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలియజేశారు ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు, వెంకటస్వామి, నరసింహారెడ్డి, శ్రీనివాసరావు, చార్లెస్,సునీత, రేణుక, రాధిక, ఖదీర్, రాము, ప్రశాంతి మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులలో నాణ్యతను పాటించాలి



–మున్సిపల్ ఛైర్మన్, వైస్ చైర్మన్

**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**

అభివృద్ధి పనులలో నాణ్యతను పాటించి భవిష్యత్తులో అవి బాగుండేలా చూసే బాధ్యత కాంట్రాక్టర్ తో పాటు మనందరిపై ఉందని అందోలు–జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో కొనసాగనున్న అండర్ లైన్ మురుకి కాలువలతో పాటు సీసీ రోడ్డు నిర్మాణం కోసం శుక్రవారం మునిసిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఏ. సత్యనారాయణ (చిట్టిబాబు) కౌన్సిలర్లు కలిసి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులలో నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్, ఏఈకి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సైలని బాబా, అనిల్ కుమార్, డాకూరి శీను, కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సహకారంతో బాధితులకు 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**భారతీయ వెలుగువెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి మార్చ్ 13**

మెదక్ జిల్లానర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సహకారంతో కొప్పులపల్లి గ్రామానికి చెందిన పోతుల గూడ నాగరాజు కు ముఖ్యమంత్రీ సహాయనిధి ద్వారా60 వేల రూపాయల చెక్కు ను అందజేయడం జరిగిందని తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా వారికి ఎటువంటి ఆరోగ్యపరంగా ప్రమాదాలు వాటిలిన ఆసుపత్రికి అయ్యే ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిరుపేదలకు చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని కొప్పుల పల్లి గ్రామానికి చెందిన పోతుల గూడ నాగరాజుకు చికిత్సల నిమిత్తం 60 వేల రూపాయల చిక్కును నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవులరాజిరెడ్డి సహకారంతో ఆయనకు అందించడం జరిగిందని తెలియజేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుఐ మూడు సంవత్సరాలలో ఎంతో మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారి చికిత్సల కోసం అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వారు కొనియాడారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా అనంతరమే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు



పేరిట ఎంతో అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేద నాకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ మనీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రతిపక్ష నాయకులు చూడలేకనేలేనిపోని ఆరోపణలు చేయడంతోనే పొద్దు గడుపుతున్నారని గత పది సంవత్సరాలు పరిపాలన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేసిందని 10 సంవత్సరాల ఏ ఒక్క నిరుపేదకు ఇండ్లు ఇవ్వకుండా కుటుంబ పరిపాలన తప్ప ఆస్తులను సంపాదించుకొ నారు గత బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తొలి ముఖ్యమంత్రి దళితుని చేస్తారని పది సంవత్సరాలు తానేముఖ్యమంత్రి పదవిని అనుభవించిన ఆయన కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు మానుకోవాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాదబిఆర్ఎస్ పార్టీప్రతి ఒక చిన్న పెద్ద నాయకులు తెలంగాణ రాష్ట్రంలో తమ గ్రామాలలో ఎన్నో అక్రమంగా భూములను సంపాదించుకున్నారే తప్ప రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎటువంటి అభివృద్ధి చేయలేదని 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం చేసినటువంటి నిధులను ఇవ్వలేని గత పరిపాలిక బీఆర్ఎస్ ప్రభుత్వమని నేడు తెలంగాణ రాష్ట్ర మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ఎంతో ఆనందంగా ప్రయాణిస్తున్నారని ఎన్నికల్లో వచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చే ప్రయత్నంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నాడని వారు తెలియజేశారుఈ కార్యక్రమంలో కొప్పులపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కరుణాకర్ రెడ్డి యాదవ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనరసింహారావు మహ్మద్ రఫీక్ ఏడవ వార్డ్ సభ్యులు గ్రామ కాంగ్రెస్ కమిటీ కార్యకర్తలు పాల్గొన్నారు

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గుముఖం పట్టాయి. గురువారంతో పోలిస్తే నేశుక్రవారం నాటి మార్కెట్లలో గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకాస్త దిగొచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో బంగారం, వెండి రేట్లను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధరపై రూ.980 పతనమై రూ.1,61,240కు చేరగా.. 22 క్యారెట్ల 10 గ్రాములపై రూ.900 తగ్గి రూ.1,47,800 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. క్రితం రోజుతో పోలిస్తే కిలో వెండిపై రూ.100 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,79,900గా ఉంది. అయితే.. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమే ధరల తగ్గుదలకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం టూరిస్ట్ బోల్తాపడి నలుగురు ప్రయాణికుల మృతి

**– క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు**
**– సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు**

నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందల్వాయి మండలంలోని గన్నారం శివారులో ఉన్న బ్రహ్మంగారి ఆలయం సమీపంలో 44వ జాతీయ రహదారిపై టూరిస్ట్ బస్సు అర్ధరాత్రి 2 గంటల సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా.. పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టూరిస్ట్ బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా.. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం తో బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం గన్నారం గ్రామ శివారులోని బ్రహ్మంగారి ఆలయం దగ్గర చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ బస్సు హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్తుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గాయపడిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. బస్సు బోల్తా పడిన సమయంలో తీవ్ర గాయాల కారణంగా వారు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడగా వారిని స్థానికుల సహాయంతో సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు.

## శేరిగూడ గ్రామస్తుల దశాబ్దాల కల సాకారం: గ్రామంలోనే కొత్త రేషన్ షాపు ప్రారంభం..

భారతీయ వెలుగు /13 మార్చి / షాద్ నగర్





రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలంశేరిగూడ గ్రామ ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. రేషన్ సరుకుల కోసం పక్క గ్రామానికి వెళ్లాల్సిన అవస్థలకు తెరదించుతూ, గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చౌకధర దుకాణం నెం.45 ఘనంగా ప్రారంభమైంది. శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ కొండం శారద గౌడ్, ఉప సర్పంచ్ మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి ఈ దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకులు సులభంగా, అందుబాటులో ఉండేలా చూడాలనే లక్ష్యంతో ఈ కొత్త దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు."ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా మేము నిరంతరం కృషి చేస్తాము. ఇకపై గ్రామ ప్రజలు బియ్యం, పప్పులు ఇతర సరుకుల కోసం మైళ్ల దూరం వెళ్లాల్సిన పనిలేదు. సకాలంలో మన గ్రామంలోనే సరుకులు పొందే వెసులుబాటు కలిగింది.అని వారు పేర్కొన్నారు.మహిళల ఆనందంమా గ్రామంలో నే రేషన్ షాపు ప్రారంభం కావడంపై ముఖ్యంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత అనుభవాలను గుర్తు చేసుకుంటూ కొందరు మహిళలు భావోద్వేగానికి లోనయ్యారు.గతంలో మధురాపురం లో రేషన్ షాపు ఉండటం వల్ల, సుమారు ఒకటిన్నర కిలోమీటర్ నడుచుకుంటూ వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సి వచ్చేది. శేరిగూడలో సొంతంగా షాపు లేక ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడ్డాము.?ఇది మా గ్రామస్తుల కల. కాంగ్రెస్ ప్రభుత్వం (ప్రజా ప్రభుత్వం) హయాంలో, మన సర్పంచ్ కొండం శంకరయ్య శారద, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మరియు వార్డు సభ్యుల కృషితో ఈరోజు మా ఊరిలోనే బియ్యం తీసుకుంటున్నాము. మా కష్టాలు గుర్తించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ యాదయ్య. వార్డు సభ్యులు, గ్రామ నాయకులు. మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని, కొత్త దుకాణంలో మొదటిసారి రేషన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. గ్రామ అభివృద్ధిలో ఇదొక మైలురాయిగా వారు అభివర్ణించారు.

## రిషి మెమోరియల్ స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం

భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చ్ 13



రిషి మెమోరియల్ స్కూల్ చేగుంట లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక రోజు విధులు నిర్వహించడం జరిగింది ప్రతిరోజు ఉపాధ్యాయులు విధి నిర్వహణ ఎంత కష్టంగా ఉంటుందో గుర్తించామని ఇకనుండి మేము కూడా మంచి విద్యార్థులుగా ఉంటూ పెద్దల పట్ల ఉపాధ్యాయుల పట్ల గౌరవప్రదంగా నడుచుకుంటామని తెలుపుతూ వారికి నచ్చిన ఉపాధ్యాయులను అనుకరిస్తూ తమదైన శైలిలో బోధన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వారికిచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం పరుచుకున్నట్లు తెలిపారు. అన్ని రంగాలకు కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైన ఉన్నత స్థానంగా వర్ణించారు.

ఈ కార్యక్రమంలో రిషి మెమోరియల్ స్కూల్ కరెస్పాండెంట్ / ప్రిన్సిపాల్ సత్యనారాయణ చైర్పర్సన్ సుష్మ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## చేగుంటలో పేకాట పై పోలీసు ల దాడి...

### పేకాట ఆడుతున్న ఆరుగురి పై కేసు నమోదు....

### రూ.57,830నగదు, 3 ఫోన్లు స్వాధీనం .....

### మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ....

భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చి 13,



మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల గ్రామ శివారులో శుక్రవారం నాడు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 57,830 నగదు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మడుగుల అరుణ్, కేదారి చంద్రం, చిట్టం వెంకటేష్, పరా ప్రవీణ్, గోపాటి పెంటయ్య, మచ్చు శ్రీకాంత్‌లను పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడి నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఘటనపై చేగుంట పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి అక్రమ చర్యల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత ఇలాంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లక్షట్ పేట్.



లక్షింపేట పట్టణంలో గల శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలోని విద్యార్థులకు India National Talent search olympiad(INTSO) పరీక్షను విజయవాడ వారు నిర్వహించారు. ఈ పరీక్షల్లో వీ. మీఖఅజఉ్ష్ర (6వ. తరగతి ) విద్యార్థికి ప్రథమ బహుమతి రావడం జరిగింది దీనిని విద్యార్థికి లక్షట్ పేట ఎంఈఓ శైలజ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని మేడం చేతుల మీదుగా విద్యార్థికి 'హూదీ' నీ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ జే సుధీర్ పాల్గొన్నారు INTSO -OLYMPIAD పరీక్షల్లో బహుమతి వచ్చిన విద్యార్థిని పాఠశాల చైర్మన్ శ్రీధర్ గారు డైరెక్టర్ శ్రీవిద్య రాష్ట్ర కోఆర్డినేటర్ బి జయరాజు ఏజీఎం అరవింద రెడ్డి జోనల్ కోఆర్డినేటర్ నాగరాజు గారు ఎంతగానో అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి శైలజ గారు పి పి టి ఇంచార్జ్ అశ్విని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులందరూ పాల్గొన్నారు

## బోయిన్‌పల్లి NIMH ముందు చెత్త డంపింగ్... స్థానికులకు తీవ్ర ఇబ్బందులు

### -వాహనదారులు, పాదాచారులకు నరకయాతన

### -- వెంటనే చెత్త తొలగించాలని స్థానికుల డిమాండ్









బోయిన్‌పల్లి(భారతీయ వెలుగు )

బోయిన్‌పల్లి ప్రాంతంలో చీ×వీ౦ ముందు ఉన్న ఖాళీ స్థలం ప్రస్తుతం చెత్త డంపింగ్ స్థలంగా మారి స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. కొంతకాలంగా ఈ ప్రాంతంలో చెత్తను నిర్లక్ష్యంగా పారబోసడం వల్ల పరిసరాలు పూర్తిగా మురికిగా మారాయి. చెత్త గుట్టలు రోజురోజుకు పెరుగుతుండటంతో వాహనదారులు, పాదాచారులు ఈ మార్గంలో ప్రయాణించడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.స్థానికుల వివరాల ప్రకారం, బాపూజీ నగర్, బోయిన్‌పల్లి మార్కెట్ మీదుగా అంజయ్య నగర్, హాస్మంత్‌పేట్ మరియు చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లే ప్రధాన మార్గం ఇదే. అయితే ఈ ఖాళీ స్థలంలో చెత్తను పెద్ద ఎత్తున పారబోసడం వల్ల రోడ్డుపై దుర్వాసన వ్యాపించి ప్రయాణం కష్టంగా మారింది. ముఖ్యంగా వర్షాకాలంలో చెత్త మరింతగా పేరుకుపోయి పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని వారు తెలిపారు.

ఈ ప్రాంతంలో చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు, ఈగలు పెరిగి ప్రజారోగ్యానికి కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాదచారులు ఈ మార్గంలో వెళ్లేటప్పుడు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుపై చెత్త ఉండటంతో వాహనాలు కూడా సరిగా వెళ్లలేక ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి.ఇంతటి సమస్య ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. చెత్తను తొలగించి ఆ ప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భవిష్యత్తులో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యం మరియు రవాణా సౌలభ్యం దృష్ట్యా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## దేశంలో వరి ఉత్పత్తిలో మొదటి స్థానం తెలంగాణదే: మంత్రి తుమ్మల



రెడ్‌హిల్స్: తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడేలా గ్రేడింగ్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, నాణ్యతా ప్రమాణాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లో నిర్వహించిన ఓ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో వరి ఉత్పత్తిలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. ఉత్పత్తి పెరిగిన నేపథ్యంలో రైతులకు మెరుగైన ఆదాయం అందించడానికి ఎగుమతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఫుడ్ ప్రాసెసింగ్‌లపై దృష్టిని సారించాలని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ కోసం మౌలిక వసతులు, అగ్రి ఆధారిత పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఖమ్మం జిల్లా బుగ్గపాడు వద్ద స్థాపించనున్న మెగా ఫుడ్ పార్క్ గురించి ఆయన వివరించారు. తెలంగాణ ఉద్యాన రంగానికి.. ముఖ్యంగా పండ్లు, కూరగాయలు, పసుపు, మిర్చి వంటి పంటలకు ఎగుమతుల్లో మంచి అవకాశాలున్నాయన్నారు. సరఫరా, ప్యాక్ హౌస్‌లు, కోల్డ్ స్టోరేజీ, లాజిస్టిక్స్ నెట్‌వర్క్ మెరుగుపడితే అంతర్జాతీయ మార్కెట్‌లో మన ఉత్పత్తుల స్థానం మరింత

## సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకురాలు కల్వకుంట్ల కవిత: రాకేష్ గైక్వాడ్

### రాకేష్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు





హైదరాబాద్ మార్చి 13 (భారతీయ వెలుగు ):

తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడే ధైర్యవంతురాలు మహిళా శక్తికి ప్రతీక ప్రజల కోసం సేవ చేసే నాయకురాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా హరి బోలి డివిజన్ తెలంగాణ జాగృతి యువ నాయకులు రాకేష్ గైక్వాడ్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో పోరాటాలు చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న కల్వకుంట్ల కవితను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తు, మహిళా ధైర్యానికి ప్రతిరూపం తెలంగాణ గౌరవానికి ప్రతీక, పదవులు వచ్చినా పోయిన ప్రజల కోసం చేసే సేవా ఎప్పటికీ నిలిచి పోతుందని ప్రజల గుండెల్లో ఆదరణతో ముందుకు వెళుతున్న కల్వకుంట్ల కవితకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫౌండర్ చైర్మన్ వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి, తెలంగాణ జాగృతి స్టేట్ కార్యనిర్వాక కార్యదర్శి ధూగుంట్ల నరేష్ ప్రజాపతి, తెలంగాణ జాగృతి యూత్ వింగ్ అల్వాల జితేందర్, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఏల్కొండ రామకోటి, ఎస్టీ సెల్ నాయకుడు రాంజీ నాయక్, తెలంగాణ జాగృతి హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్, తెలంగాణ జాగృతి వ నాయకులు హర్ష అస్తానా, శ్రీకర్, రాజు తారకేశ్వరి నేత ,రాజ్ కుమార్, ఓంకార్ స్వామి, నందాల అనిల్ కుమార్, నితీష్, నిలై భూషణ్ రాయ్, అస్థాన, రూప్ సింగ్, సచిన్, శశి, పల్లవి ముఖేష్, రాహుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్లమాంబ జయంతి .... చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన. ఎమ్మెల్యే మెఘారెడ్డి

### మొల్లమాంబ విగ్రహ స్థలం ఏర్పాటుకు.. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత. . పట్టణ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు బి వెంకటేష్ ...

### విగ్రహ స్థలానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ....

### స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు, కౌన్సిలర్లకు పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘన సన్మానం ...

భారతీయ వెలుగు వనపర్తి ప్రతినిధి మార్చి 14 :





వనపర్తి జిల్లా కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘం కమిటీ హాల్ నందు శుక్రవారం రోజు తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొల్లమాంబ జయంతి సందర్భంగా వనపర్తి శాసన సభ్యులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మొల్ల జయంతి పురస్కరించుకొని ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ,,కవయిత్రి మహిళా మనురాలైన మొల్ల రామాయణం సంస్కృత కావ్యాన్ని సరళంగా తెలుగులో అద్భుతంగా రచించిన తొలి తెలుగు కవియిత్రి మొల్లమాంబ అని అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. మొల్ల ఆశయాలని ప్రతి ఒక్కరూ ఆచరణలో పాటించి ముందుకు కొనసాగించాలన్నారు.కుమ్మరులు అన్ని రంగాలలో ప్రాముఖ్యత వహిస్తున్నారు .వనపర్తి పట్టణంలో మొల్లమాంబ విగ్రహం ఏర్పాటుకోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డికి వనపర్తి కుమ్మరి శాలివాహన సంఘం పెద్దల తరపున పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ వినతి పత్రం అందజేశారు.మొల్లమాంబ విగ్రహం స్థలం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మెఘా రెడ్డి.. విగ్రహ ఏర్పాటు స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అడగంగానే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి వనపర్తి పట్టణ కుమ్మరి శాలివాన సంఘం పెద్దలు యువకులు మహిళలు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,కౌన్సిలర్లను పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంఘం పట్టణ ఉపాధ్యక్షులు బి. తిరుపతయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, కోశాధికారి గుణగంటి స్వామి, వనపర్తి పట్టణ మరియు మండలాల, గ్రామాల కుమ్మరి శాలివాన సంఘం, పెద్దలు,మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం మార్చి 14, 2026

# జగద్గిరిగుట్టలో తాగునీటి సంక్షోభం

- జలమండలి కార్యాలయం ఎదుట కాలనీవాసుల ఆందోళన
- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీటి సరఫరా దెబ్బతింది: మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆరోపణ



**కుత్బుల్లాపూర్, మార్చి 13 భారతీయ వెలుగు**
జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్.జి.కే కాలనీలో గత రెండు నెలలుగా సరైన నీటి సరఫరా జరగడం లేదని ఆరోపిస్తూ కాలనీవాసులు శుక్రవారం జగద్గిరిగుట్ట జలమండలి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ కాలనీవాసులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలుకుల జగన్ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభ దశలోనే ప్రజలకు తాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతి రెండు రోజులకు ఒకసారి మూడు గంటలపాటు నిరంతరంగా మంచినీటి సరఫరా జరిగేదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటి సరఫరా మూడు రోజులకు ఒకసారి మాత్రమే జరుగుతోందని, అది కూడా కేవలం గంటపాటు మాత్రమే అందుతున్నట్లు తెలిపారు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మార్చి నెలలోనే తాగునీటి కొరత ఇలా ఉంటే, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించి కాలనీవాసులకు సమయానికి తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మపురి అంజయ్య, నాయకులు భూపతి రెడ్డి, పరశురాములు, వెంకటస్వామి గౌడ్, నరసింహారెడ్డి, హనుమంతు, బ్రహ్మచారి, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

# సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు రూ.2 కోట్ల NREGS నిధులు -- సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం



**భారతీయ వెలుగు సంగారెడ్డి మార్చ్ 13**
సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి చీ=జు+ూ నిధుల ద్వారా రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు తెలిపారు. మంజూరైన ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు రేపటి నుంచే ప్రారంభం కానున్నాయని ఆయన చెప్పారు.
రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ , ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.
ఇదిలా ఉండగా, సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# దుండిగల్ టౌన్ ప్లానింగ్‌లో అవినీతి కలకలం సూపర్వైజర్ సంజన విధుల నుంచి తొలగింపు

- ఏసీబీ దాడుల్లో బయటపడిన డిజిటల్ ఆధారాలు ి భర్త సంస్థ ఖాతాకు డబ్బులు మళ్లించినట్లు అనుమానం బాధ్యతలు సరితా సేన్‌కు అప్పగింత



**కుత్బుల్లాపూర్, మార్చి భారతీయ వెలుగు**
దుండిగల్ సర్కిల్‌లో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్న సంజనపై అవినీతి ఆరోపణలు వెలుగులోకి రావడంతో ఆమెను విధుల నుంచి తొలగిస్తూ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన సోదాల్లో బయటపడిన ప్రాథమిక ఆధారాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి 19న దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో సంజనకు సంబంధించిన అనధికారిక ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కొన్ని ఆధారాలు లభించినట్లు సమాచారం. ముఖ్యంగా వాట్సాప్ చాట్‌లు, ఇతర డిజిటల్ ఆధారాల్లో అక్రమంగా డబ్బులు స్వీకరించినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ లావాదేవీలు సంజన భర్తకు చెందిన సంస్థ ఖాతాకు మళ్లించబడినట్లు కూడా ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. ఈ చర్యలు ప్రభుత్వ సేవా నియమావళిని ఉల్లంఘించేలా ఉండటమే కాకుండా ప్రజా సేవల పారదర్శకతకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమాలు, సంబంధిత సీసీఏ నిబంధనల ప్రకారం ఆమెపై క్రమశిక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంజనను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, దుండిగల్ సర్కిల్‌లో ఆమె నిర్వహిస్తున్న బాధ్యతలను తక్షణమే నిజాంపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సరితా సేన్‌కు అప్పగించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, ఈ వ్యవహారంపై ఏసీబీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# ఆటో డ్రైవర్లకు ఉచితంగా అద్దాలు పంపిణీ

### రోడ్డు భద్రతలో డ్రైవర్ల కంటి చూపే ప్రధానం: సిఐ రవి కుమార్



**గజ్వేల్ మార్చి 13, భారతీయ వెలుగు**
రోడ్డు భద్రతలో డ్రైవర్ల కంటిచూపు కీలకపాత్ర పోషిస్తుం దని గజ్వేల్ సిఐ రవి కుమార్ అన్నారు శుక్రవారం గజ్వేల్ ఐ హాస్పిటల్ డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ రవి కుమార్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారు ఈ సంద ర్భంగా సిఐ రవి కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారుల భద్రతకు పోలీస్‌శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అన్నారు రోజువారి ఆటో డ్రైవర్లకు స్పష్టమైన కంటి చూపు అవసరమైనందున చెప్పారు ఆటో డ్రైవర్లు ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా కంటిచూపును పరీక్షించుకోవాలన్నా రు గజ్వేల్ ఐ హాస్పిటల్ ఉచితంగా అద్దాలు పంపిణీ సహకరించిన డాక్టర్ మహేష్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తలకుక్కల రాజేశం అబ్బ గౌనిరాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# పుస్తెలతాడు సైజు పేరుతో మోసం

- ఇద్దరు నిందితుల అరెస్ట్, బంగారం స్వాధీనం
- పరిచయస్తులైనా బంధువులైనా
- బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి
- సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్




**సిద్ధిపేట మార్చి 13,భారతీయ వెలుగు**
నమ్మించి మోసానికి పాల్పడి, అసలు పుస్తెలతాడు స్థానంలో నకిలీది ఇచ్చి దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తులను సిద్దిపేట టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుండి బంగారు పుస్తెలతాడును రికవరీ చేసి, వారిని రిమాండ్‌కు తరలించారు కేసు వివరాలు తెలియపరుస్తూ గజ్వేల్ =ఁ= కాలనీకి చెందిన గున్నాల అనురాధకు ఆమె మేనమామ కొడుకు అయిన ఎల్లరాజు (తండ్రి శ్రీనివాస్, సిద్దిపేట) గత ఏడాది డిసెంబర్ 19, 2025న ఫోన్ చేశాడు. తన భార్యకు కొత్త పుస్తెలతాడు చేయించాలని, అనురాధ మెడలో ఉన్న తాడు బాగుందని, దాని సైజు ఇస్తే అలాగే చేయిస్తానని నమ్మబలికాడు అతని మాటలు నమ్మిన అనురాధ సిద్దిపేటకు రాగా నిందితుడు ఆమెను పారుపల్లి వీధిలోని 'భానుశ్రీ జ్యువెలర్స్' షాపుకు తీసుకువెళ్లాడు. అక్కడ పనిచేసే గోల్డ్ స్మిత్ సిరికొండ నాగరాజుకు ఆ పుస్తెలతాడును ఇచ్చి, సైజు తీసుకోవడానికి సమయం పడుతుందని చెప్పి అనురాధను ఇంటి దగ్గర విడిచిపెట్టాడు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్దకు పిలిపించి ఆమెకు పుస్తెలతాడును తిరిగి ఇచ్చేశాడు. ఇంటికి వెళ్ళిన కొన్ని రోజుల తర్వాత అనురాధ తన వద్ద ఉన్న పుస్తెలతాడును పరిశీలించగా, అది నకిలీది అని గుర్తించింది. ఎల్లరాజు గోల్డ్ స్మిత్ నాగరాజు కలిసి తన అసలు బంగారు తాడును కాజేసి, మోసం చేశారని గ్రహించిన బాధితురాలు సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం నిందితులైన ఎల్లరాజు సిరికొండ నాగరాజులను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి చోరీకి గురైన బంగారు పుస్తెలతాడును స్వాధీనం చేసుకుని, నిందితులను జుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.పరిచయస్తులైనా, బంధువులైనా బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నమ్మించి సైజులు అడిగే వారి పట్ల జాగ్రత్త వహించాలని సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సూచించారు

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ జుట్టు శేఖర్.



ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామ సర్పంచ్ జుట్టు శేఖర్ నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.
పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా చదివి తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. పట్టుదలతో చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అలాగే పత్తికుంటపల్లి గ్రామం నుంచి జిల్లాస్థాయి, మండల స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు ఉత్తమ బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మన గ్రామాన్ని విద్యారంగంలో ముందంజలో నిలిపేలా విద్యార్థులు కృషి చేయాలని సర్పంచ్ జుట్టు శేఖర్ కోరారు.

# నిజాంపేట్‌లో రోడ్ల దుస్థితి, దోమల బెడద – – తక్షణ చర్యలు కోరిన ఆకుల సతీష్ టీమ్

- ప్రధాన రహదారుల మరమ్మతులు పూర్తి చేయాలని డిమాండ్ చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించి ఫాగింగ్ పెంచాలని విజ్ఞప్తి



**నిజాంపేట్, మార్చి 13 భారతీయ వెలుగు**
నిజాంపేట్ సర్కిల్ పరిధిలో రోడ్ల దుస్థితి, పెరుగుతున్న దోమల సమస్యపై ఆకుల సతీష్ టీమ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ప్రధాన రహదారుల మరమ్మతుల కోసం నిర్వహించిన నిరసన కార్యక్రమం అనంతరం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పనులు చేపట్టారని, ఇంకా పలు ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి యథాతథంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగిలిన అన్ని ప్రధాన రహదారుల మరమ్మతు పనులను కూడా తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి ఆకుల సతీష్ టీమ్ వినతిపత్రం సమర్పించింది. రహదారులు దెబ్బతినడం వల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు రోజువారీగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా, ప్రాంతంలో పెరుగుతున్న దోమల సమస్యపై కూడా వారు అధికారుల దృష్టిని ఆకర్షించారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ఉన్న ఐదు చెరువుల్లో విస్తృతంగా పెరిగిన గుర్రపు డెక్క కారణంగా దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల చెరువుల్లో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించి దోమల నిర్మూలన కోసం ప్రత్యేకంగా స్ప్రే నిర్వహించాలని అధికారులను కోరారు. అలాగే జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం ప్రతి వారానికి ఒకసారి దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, రహదారి సమస్యల పరిష్కారం దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేసింది. ఈ సమస్యలపై స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతూ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి అధికారికంగా ఫిర్యాదు సమర్పించినట్లు వారు తెలిపారు.

# జాగృతి అధ్యక్షురాలు కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొట్టాల యాదగిరి



**గజ్వేల్ మార్చి 13 భారతీయ వెలుగు**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లో వారిని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, బతుకమ్మ పండుగను ప్రపంచవ్యాప్తం చేయడంలో జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన కృషి అభిందనీయం అని, అన్నారు,రాష్ట్రవ్యాప్తంగా జాగృతి నాయకులు, కార్యకర్తలు కవితకు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి, ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బతుకమ్మ వంటి పండుగలను గ్లోబల్ వేదికలపై నిలబెట్టిన ఆమె నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల ఖమ్మం వెలుగుమట్ల బాధితుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలవాలని ఆకాంక్షించారు

# రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు "ఈద్ కా తోఫా" పంపిణీ

- కుత్బుల్లాపూర్‌లో కొంపల్లి, బహదూర్‌పల్లి మసీదుల వద్ద కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ -- రంజాన్ సోదరభావం, సేవాభావానికి ప్రతీక అని వ్యాఖ్య



**కుత్బుల్లాపూర్, మార్చి 13 భారతీయ వెలుగు**
రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం కింద పంపిణీ కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి, బహదూర్‌పల్లి మసీదులలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలను పంపిణీ చేశారు. మసీదుల ద్వారా ఎంపిక చేసిన కుటుంబాలకు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సహనం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. పేద, అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షైక్ ఇబ్రహీం, పూర్ణచందర్ రావు, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, కుంట శ్రీనివాస్, మసీదు కమిటీ అధ్యక్షులు మహ్మద్, సభ్యులు షైక్ ఖాదీర్, సలీం, మైబలి, జహంగీర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వాసులకు మరో అర్బన్ పార్క్

నగరవాసులకు ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. నగర శివార్లలో మరో భారీ పచ్చని ప్రదేశం 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' రూపంలో అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి తెరదించుతూ, ఆమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ భూములను 'రిజర్వ్ ఫారెస్ట్'గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నగర పర్యావరణానికి పెద్ద పీట వేయనుంది. సుమారు 424 ఎకరాల 31 గుంటల భారీ విస్తీర్ణంలో ఈ అటవీ భూభాగం విస్తరించి ఉంది. తెలంగాణ ఫారెస్ట్ చట్టం-1967లోని సెక్షన్ 15 ప్రకారం.. పర్యావరణ, అటవీ శాఖ ఈ హోదాను కల్పించింది. ఈ భూముల్లోని సాహెబ్‌నగర్ కలాన్ గ్రామానికి చెందిన 102 ఎకరాలపై సుదీర్ఘ కాలంగా కోర్టులో వివాదం నడిచింది. దీనిని 'సాహెబ్‌నగర్ కలాన్ కేసు'గా పిలుస్తారు. చివరకు సుప్రీంకోర్టు అటవీ శాఖ వాదనను సమర్థిస్తూ తీర్పు ఇవ్వడంతో ఆక్రమణదారుల నుంచి ఈ భూమికి విముక్తి లభించింది. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న తరుణంలో? ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించే 'గ్రీన్ లంగ్ స్పేస్'గా దీనిని తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యాటకుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ కుటుంబాలతో కలిసి వారాంతాల్లో సమయాన్ని గడిపేలా విశ్రాంతి ప్రదేశాలు, చిన్నారుల కోసం ప్లే ఏరియాలు రానున్నాయి. అడవుల ప్రాముఖ్యతను వివరించేలా నాలెడ్జ్ సెంటర్లను ఇక్కడ నిర్మించే అవకాశం ఉంది. రిజర్వ్ ఫారెస్ట్ హోదా రావడం వల్ల ఇక్కడ ఉన్న స్థానిక వృక్ష సంపద, జీవవైవిధ్యానికి చట్టపరమైన రక్షణ లభిస్తుంది. ఇకపై ఇక్కడ ఎలాంటి అనధికారిక నిర్మాణాలు లేదా ఆక్రమణలకు తావు ఉండదు. హైదరాబాద్ చుట్టుపక్కల ఇప్పటికే ఉన్న గజ్వేల్, శామీర్‌పేట వంటి అర్బన్ పార్కుల తరహాలోనే.. గుర్రంగూడ పార్క్ కూడా బిఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం, సాగర్ రోడ్ ప్రాంతాల వారికి ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది.

# వన్డే వరల్డ్ కప్‌పై బీసీసీఐ స్పెషల్ ఫోకస్



## ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లపై దృష్టి

భారత క్రికెట్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది. వరుసగా రెండు టీ20 ప్రపంచకప్‌లు గెలవడంతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీని కూడా ముద్దాడి వైట్ బాల్ క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా ఎదిగింది. అయితే ఇన్ని విజయాలు ఉన్నప్పటికీ టీమ్‌ఇండియాకు ఒక వెలితి మాత్రం అలాగే ఉండిపోయింది. అదే 50 ఓవర్ల వన్డే వరల్డ్ కప్. 2011 తర్వాత భారత్ మళ్లీ ఆ ట్రోఫీని ముద్దాడలేదు. గత టోర్నీలో సొంత గడ్డపై ఫైనల్ వరకు వచ్చినా ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమి అభిమానులను ఇంకా వేధిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ ఇప్పుడు ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. 2027లో జరిగే వన్డే వరల్డ్ కప్ టార్గెట్‌గా ఇప్పటి నుంచే భారీ వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల కోసం ఒక ప్రత్యేక ప్లాన్ సిద్ధం చేసింది. టీమ్‌ఇండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లోనే ఆడుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ నాటికి వీరిద్దరూ పూర్తి ఫామ్‌లో ఉండాలని బీసీసీఐ భావిస్తోంది. అందుకే వారిద్దరికీ తగినంత ప్రాక్టీస్ లభించేలా రాబోయే విదేశీ పర్యటనల్లో అదనపు వన్డే మ్యాచులను షెడ్యూల్ చేయాలని నిర్ణయించింది. సాధారణంగా జరిగే మ్యాచుల కంటే ఎక్కువ వన్డేలు ఆడటం వల్ల ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మెగా టోర్నీకి మెరుగ్గా సిద్ధమవడానికి అవకాశం ఉంటుంది.ప్రస్తుతం అందరి దృష్టి ఐపీఎల్ 2026 సీజన్ పైనే ఉన్నప్పటికీ, మే నెలలో లీగ్ ముగిసిన వెంటనే టీమ్‌ఇండియా తన రూటు మార్చుకోనుంది. ఇప్పటివరకు టీ20లకు ఇచ్చిన ప్రాధాన్యతను ఇకపై వన్డే ఫార్మాట్?కు మళ్లించనున్నారు. ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఆఫ్ఘనిస్థాన్‌తో ఒక టెస్ట్, మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. దీని తర్వాత ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి అక్కడ ఐదు టీ20లతో పాటు మూడు వన్డేలు ఆడేలా షెడ్యూల్ ఉంది. అయితే ఇంగ్లాండ్ పర్యటనలో కూడా మరిన్ని వన్డేలు చేర్చే అవకాశం కనిపిస్తోంది. భారత జట్టుతో సిరీస్ అంటే ఇతర దేశాల బోర్డులకు కూడా భారీ ఆదాయం వస్తుంది. అందుకే న్యూజిలాండ్, ఇంగ్లాండ్ వంటి బోర్డులు తమ పర్యటనల్లో అదనపు వన్డే మ్యాచులను చేర్చాలని బీసీసీఐని కోరుతున్నాయి. కివీస్ బోర్డు ఇప్పటికే మరిన్ని వన్డేల కోసం రిక్వెస్ట్ పంపగా, బీసీసీఐ కూడా సానుకూలంగా స్పందించింది. అలాగే శ్రీలంక, వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్లతో కూడా భారత్ పరిమిత ఓవర్ల సిరీస్‌లు ఆడేలా ప్లాన్ చేస్తోంది. ఈ అదనపు మ్యాచులు ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా భారత జట్టుకు ఎంతగానో ఉపయోగపడతాయి. మరోవైపు విరాట్, రోహిత్ ఇప్పటికే తమ తదుపరి లక్ష్యంపై దృష్టి సారించారు. ఐపీఎల్ 2026 కోసం ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వయసులోనూ రో-కో ఫిట్?నెస్?, ఆటపై వాళ్లు చూపిస్తున్న అంకితభావానికి అభిమానులు ఫిదా అవుతున్నారు. వాళ్లు చేస్తున్న ఈ కసరత్తులు కేవలం ఐపీఎల్ కోసమే కాదు, భవిష్యత్తులో రాబోయే వన్డే సిరీస్‌లకు కూడా ఉపయోగపడేలా కనిపిస్తున్నాయని ఫ్యాన్స్ అంటున్నారు. 2011లో ధోనీ సారథ్యంలో గెలిచిన వన్డే వరల్డ్ కప్ మళ్లీ భారత్?కు దక్కలేదు. 2023లో చేజారిన ఆ అవకాశాన్ని 2027లో దక్షిణాఫ్రికా వేదికగా ఎలాగైనా అందిపుచ్చుకోవాలని భారత్ భావిస్తోంది. జట్టు అద్భుతంగా ఆడుతున్న తరుణంలో కోహ్లీ, రోహిత్ వంటి సీనియర్స్ అండగా ఉంటే ట్రోఫీని గెలవడం కష్టం కాదని బోర్డు నమ్ముతోంది. అందుకే మ్యాచుల సంఖ్యను పెంచి ఆటగాళ్లను మానసికంగా, శారీరకంగా సిద్ధం చేయడమే బీసీసీఐ ముందున్న ప్రధాన లక్ష్యం.

వన్డేల్లో రోహిత్, కోహ్లీలు ఉండడం జట్టుకు పెద్ద బలం. ఈ ఇద్దరు దిగ్గజాలు మైదానంలో ఉంటే ప్రత్యర్థులకు వణుకు పుట్టడం ఖాయం. అదనపు మ్యాచులు ఆడటం ద్వారా వారు తమ ఫామ్ దెబ్బతినకుండా చూసుకోవచ్చు. ఐపీఎల్ తర్వాత జరగబోయే వరుస సిరీస్‌లు యువ ఆటగాళ్లకు కూడా సీనియర్ల నుంచి నేర్చుకునే గొప్ప అవకాశాన్ని కల్పిస్తాయి. మొత్తం మీద చూస్తే 2027 వన్డే వరల్డ్ కప్ కోసం బీసీసీఐ వేస్తున్న అడుగులు పక్కా ప్రణాళికతో ఉన్నట్లు కనిపిస్తున్నాయి. మరి ఈ ప్లాన్స్ ఎంతవరకు సక్సెస్ అవుతాయో చూడాలి.

# కేకేఆర్ కెప్టెన్సీకి రహానే గుడ్ బై?



ఐపీఎల్ 19వ సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతున్న తరుణంలో సోషల్ మీడియాలో ఓ వార్త కోల్‌కతా నైట్ రైడర్స్ అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. టోర్నమెంట్ ప్రారంభానికి కేవలం 2 వారాల ముందు కెప్టెన్ అజింక్యా రహానే తన కెప్టెన్సీ నుంచి తప్పుకున్నారనే వార్త సోషల్ మీడియా దావానలంలా వ్యాపించింది. మార్చి 12, 2026 తేదీతో ఉన్న ఈ ప్రకటన నిజమేనని చాలా మంది నమ్మారు. అయితే లోతుగా విచారించగా ఈ వార్తలో ఎలాంటి నిజం లేదని తేలింది.సోషల్ మీడియాలో అజింక్యా రహానే ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ లాగా కనిపిస్తున్న ఓ స్క్రీన్ షాట్ వైరల్ అయ్యింది. అందులో "కొత్త నాయకుడిని తయారు చేసేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నాను, అందుకే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను" అని ఉంది. ఈ పోస్ట్ ప్రొఫెషనల్‌గా ఉండటంతో చాలా మంది దీనిని అధికారిక ప్రకటనగా భావించి షేర్ చేశారు. వైరలవుతున్న ఈ వార్తలపై లోతుగా విచారించగా.. ఇది పూర్తిగా అబద్ధమని తేలింది. అజింక్యా రహానే కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ లేదా ఎక్స్ హ్యాండిల్స్‌లో ఎక్కడా ప్రకటించలేదు. అలాగే కేకేఆర్ జట్టు యాజమాన్యం కూడా దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. గతేడాది ముంబై డొమెస్టిక్ టీమ్ కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నప్పుడు అజింక్యా రహానే చేసిన పాత ప్రకటనను ఎవరో ఆకతాయిలు ఎడిట్ చేసి కేకేఆర్ పేరుతో వైరల్ చేశారు. 2024లో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్‌కు వెళ్లిన తర్వాత కేకేఆర్ పగ్గాలను అజింక్యా రహానేకు అప్పగించారు. గత సీజన్ జట్టుకు అంతగా కలిసిరాకపోయినా.. కేకేఆర్ యాజమాన్యం అజింక్యా రహానే అనుభవంపైనే నమ్మకం ఉంచింది. ఐపీఎల్ 2026లో కూడా అజింక్యా రహానే కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును ముందుండి నడిపించనున్నారు. మార్చి 29న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగే మ్యాచ్‌తో కేకేఆర్ తన ఐపీఎల్ ప్రయాణాన్ని ప్రారంభించనుంది.

# నేడు కుల్దీప్ యాదవ్ పెళ్లి..




టీమిండియా స్టార్ క్రికెటర్ కుల్దీప్ యాదవ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నాడు. తన చిన్ననాటి స్నేహితురాలు వంశిక చద్దాను శనివారం పెళ్లి చేసుకోనున్నాడు. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలో వీరి వివాహం ఘనంగా జరగనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 విజయానంతరమే కుల్దీప్ యాదవ్ పెళ్లి వార్త అందరి దృష్టిని ఆకర్షించింది. అతని కాబోయే సతీమణి గురించి తెలుసుకోవడానికి నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు. వంశిక చద్దా, కుల్దీప్ యాదవ్ చిన్ననాటి స్నేహితులు. ఇద్దరూ కాన్పూర్‌కు చెందినవారే. పాఠశాల స్థాయి నుంచి ఈ ఇద్దరి మధ్య స్నేహం ఉన్నట్లు తెలుస్తోంది. కాన్పూర్‌లోని శ్యామ్ నగర్‌లో వంశిక కుటుంబం నివసిస్తుండగా.. కుల్దీప్ యాదవ్ కుటుంబం కాన్పూర్‌లోని లాల్ బంగ్లా ప్రాంతంలో ఉంటుంది. కాలక్రమేణా వీరి స్నేహం కాస్తా ప్రేమగా మారింది. అంతర్జాతీయ క్రికెట్‌లో కుల్దీప్ యాదవ్‌కు మంచి గుర్తింపు లభించినప్పటికీ, వంశిక మాత్రం బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా సాదాసీదా జీవితాన్నే గడుపుతున్నారు.వంశిక చద్దా.. భారత ప్రముఖ ఆర్థిక సంస్థ అయిన న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ)లో పనిచేస్తున్నారు. ఈ సంస్థలో మేనేజర్ లేదా అడ్మినిస్ట్రేటివ్ స్థాయిలో ఆమె పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీల సతీమణుల్లా కాకుండా.. వంశిక తనకంటూ ఒక ప్రత్యేకమైన వృత్తిని ఎంచుకున్నారు. ఆమె సోషల్ మీడియాకు దూరంగా ఉండటంతో పాటు బహిరంగ వేడుకల్లో కూడా చాలా అరుదుగా కనిపిస్తారు.కుల్దీప్ యాదవ్ క్రికెట్ విజయాల వల్ల నిరంతరం వార్తల్లో నిలుస్తుంటే.. వంశిక మాత్రం ప్రైవేట్ లైఫ్ గడపడానికే మొగ్గు చూపుతున్నారు. కుల్దీప్ క్రికెట్ కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొన్న సమయంలో వంశిక ఎంతో మద్దతుగా నిలిచిందని వారి సన్నిహితులు చెబుతుంటారు. ఆమె వ్యక్తిగత విషయాలు గోప్యంగా ఉండటమే ఆమెపై ప్రజల్లో మరింత ఆసక్తిని పెంచింది. శుక్రవారం) హల్దీ, మెహందీ వేడుకలు జరగనున్నాయి. శనివారం(మార్చి 14) ముస్సోరిలో కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య వివాహం జరగనుంది. పలువురు భారత క్రికెటర్లు ఈ వివాహ వేడుకకు హాజరయ్యే అవకాశం ఉంది. మార్చి 17న

# యువరాజ్ సింగ్ దగ్గర పంత్ స్పెషల్ క్లాసులు!



ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి సమయం దగ్గరపడుతున్న తరుణంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తన ఆటను సరికొత్తగా తీర్చిదిద్దుకునే పనిలో పడ్డాడు. గత సీజన్లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన రిషబ్ పంత్.. ఈ సారి ఎలాగైనా అద్భుతమైన రీఎంట్రీ చేయాలని పట్టుదలతో ఉన్నాడు. ఇందులో భాగంగా భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ వైట్-బాల్ ప్లేయర్లలో ఒకడైన యువరాజ్ సింగ్‌ను మెంటార్‌గా ఎంచుకుని.. ముంబై వేదికగా కఠినమైన శిక్షణను పూర్తి చేశారు. ముంబైలోని చారిత్రాత్మక బ్రబౌర్న్ స్టేడియంలో దాదాపు 4 రోజుల పాటు ఈ ప్రత్యేక శిక్షణా శిబిరం జరిగింది. ఈ సెషన్లలో రిషబ్ పంత్ కేవలం బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయడమే కాకుండా యువీ నుంచి విలువైన సలహాలను స్వీకరించారు. ముఖ్యంగా వైట్-బాల్ క్రికెట్‌లో తన పవర్ హిట్టింగ్‌ను మెరుగుపరుచుకోవడంపై రిషబ్ పంత్ దృష్టి పెట్టాడు. ఫీల్డింగ్ పరిమితులను అనుకూలంగా మార్చుకుంటూ కొత్త రకమైన షాట్లను ప్రయోగించడం.. ఒత్తిడి సమయంలో వికెట్ కాపాడుకుంటూనే పరుగులు రాబట్టడం వంటి అంశాలపై యువరాజ్ సింగ్ శిక్షణ ఇచ్చాడు. మ్యాచ్ పరిస్థితులను ప్రతిబింబించేలా డే అండ్ నైట్ ఈ ప్రాక్టీస్ సెషన్లు నిర్వహించడం విశేషం. యువరాజ్ సింగ్‌కు యు ప్లేయర్లను అద్భుతమైన ఫామ్‌లోకి తీసుకురావడంలో మంచి ట్రాక్ రికార్డు ఉంది. గతంలో అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వంటి యువ కెరటాలు యువీ గైడెన్స్‌లోనే ప్రపంచ స్థాయి బ్యాటర్లుగా ఎదిగారు. అదే విధంగా గతంలో సంజూ శాంసన్ కూడా యువరాజ్ వద్ద శిక్షణ పొందాడు. ఇప్పుడు రిషబ్ పంత్ కూడా అదే బాటలో పయనిస్తూ.. తనలో ఉన్న పాత దూకుడును తిరిగి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఆగస్టు 2024 తర్వాత రిషబ్ పంత్ భారత్ తరఫున పరిమిత ఓవర్ల క్రికెట్లో పెద్దగా కనిపించలేదు.. కాబట్టి ఈ ఐపీఎల్ సీజన్ అతని కెరీర్‌కు ఎంతో కీలకం కానుంది. ముంబైలో తన వ్యక్తిగత శిక్షణ ముగించుకున్న వెంటనే రిషబ్ పంత్ నేరుగా చెన్నైకి చేరుకున్నాడు. అక్కడ లక్నో సూపర్ జెయింట్స్ జట్టు నిర్వహిస్తున్న ప్రీ-సీజన్ క్యాంపులో రిషబ్ పంత్ చేరాడు. ఈ క్యాంపు సీనియర్ కోచ్‌లు భరత్ అరుణ్, లాన్స్ క్లూజనర్ పర్యవేక్షణలో జరుగుతోంది. ఇక్కడ రిషబ్ పంత్ తన జట్టు సభ్యులైన ఆయుష్ బదోని, మయాంక్ యాదవ్ వంటి వారితో కలిసి వ్యూహాలను సిద్ధం చేస్తున్నారు. మార్చి 15 తర్వాత ఈ క్యాంపు లక్నోకు తరలి వెళ్లనుంది. ఏప్రిల్ 1న తన పాత జట్టు అయిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతోనే లక్నో తన తొలి మ్యాచ్ ఆడనుండటం విశేషం. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ కూడా తమ ఐపీఎల్ సన్నాహాలను ముమ్మరం చేసింది. మార్చి 17 నుంచి జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో హెడ్ కోచ్ కుమార్ సంగక్కర ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు ఆ జట్టు ప్రకటించింది. రవీంద్ర జడేజా, రవి బిష్ణోయ్ వంటి కీలక ప్లేయర్లు ఇప్పటికే ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారు. రాజస్థాన్ రాయల్స్ తమ మొదటి పోరాటాన్ని మార్చి 30న గౌహతి వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో చేయనుంది. మొత్తానికి ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ స్టార్ ఆటగాళ్ల మధ్య గట్టి పోటీని తలపించేలా కనిపిస్తోంది.

# 'ఖుషి'లో కనిపించిన పవన్‌కల్యాణ్‌ని ఇందులో చూస్తారు!




"పవన్‌కల్యాణ్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేశారు. కాలరే ఎత్తరా... పాట చిత్రీకరణ ప్రారంభమైన రోజు ఆయన ఒక స్టెప్ వేసి చూసుకోగానే సెట్ అంతా చప్పట్లు, ఈలలతో దద్దరిల్లిపోయింది. ఇక థియేటర్‌లో సందడి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు" అన్నారు హరీశ్‌శంకర్. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించారు. శ్రీలీల, రాశీ ఖన్నా కథానాయికలు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో కాలరే ఎత్తరా... అంటూ సాగే ఈ చిత్రంలోని పాటని విడుదల చేశారు. దేవిశ్రీప్రసాద్ స్వరకల్పనలోని ఈ పాటని కాసర్ల శ్యామ్ రచించగా, రామ్ మిర్యాల ఆలపించారు.


పాట విడుదల అనంతరం దర్శకుడు హరీశ్‌శంకర్ మాట్లాడుతూ "ఈసారి పవన్‌కల్యాణ్ పర్ఫార్మెన్స్ బద్దలైపోయిద్ది అని నేను చెబుతూనే ఉన్నా. నిజంగా ద్వితీయార్ధంలో గాఢమైన సన్నివేశాల్లో ఆయన అద్భుతంగా నటించారు. పవన్‌కల్యాణ్‌తో సినిమా అనగానే కథ కూడా వినకుండా సినిమా చేయడానికి అంగీకారం తెలిపారు రాశీ ఖన్నా. కాలరే ఎత్తరా... పాటలో పవన్‌కల్యాణ్‌తో కలిసి అద్భుతంగా డాన్స్ చేశారు" అన్నారు.

నిర్మాత రవిశంకర్ యలమంచిలి మాట్లాడుతూ "పవన్‌కల్యాణ్‌తో గుర్తుండిపోయే చిత్రం చేయాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. మేమూ అదే తరహాలోనే శ్రమించి ఈ సినిమా చేశాం. దర్శకుడు హరీశ్... 'గబ్బర్‌సింగ్' స్థాయికి తగ్గకూడదనే కసితో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. అభిమానులకు మేం ఇచ్చే హామీ ఒక్కటే. 'ఖుషి'లో కనిపించిన పవన్‌కల్యాణ్‌ని మరోసారి ఇందులో చూస్తారు" అన్నారు. "గతంలో 'భీమ్లానాయక్' సినిమాకి రెండు పాటలు రాసినా...పవన్‌కల్యాణ్‌కి ఒక మంచి డాన్స్ నెంబర్ రాయలేదనే ఓ వెలితి ఉండేది. అది ఈ పాటతో తీరింది" అన్నారు గీత రచయిత కాసర్ల శ్యామ్. ఈ సినిమా ట్రైలర్‌ని ఈ నెల 14న విడుదల చేయనున్నారు. 15న విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించనున్నారు.

# ఇక మౌనంగా ఉండను

నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు సామాజిక మాధ్యమాల్లో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కథానాయిక రష్మిక ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని హెచ్చరిస్తూ ఓ లేఖని విడుదల చేశారు. "ఎనిమిదేళ్లుగా నన్ను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేస్తూ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. నేను ఎప్పుడూ మాట్లాడని పదాలతో కొంతమంది కథనాలు రాస్తున్నారు. అలాంటి తప్పుడు ప్రచారం నన్నెంతో బాధపెట్టినప్పటికీ, మౌనంగానే ఉన్నాను. ఇప్పుడు నాతో పాటు నా సన్నిహితులను కూడా ఇందులోకి లాగుతున్నారు. గడిచిన 24 గంటల్లో నాపై తీవ్రస్థాయిలో దుష్ప్రచారం చేశారు. ఎనిమిదేళ్ల కిందట ఒక ప్రైవేటు సంభాషణలోని కొంత భాగాన్ని ఉద్దేశపూర్వకంగా తీసి కొందరు ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిగత గోప్యతపై కూడా అంతే తీవ్రంగా దాడి చేస్తూ పరువు నష్టం కలిగిస్తున్నారు. ఇకపై నేను మౌనంగా ఉండలేను. సోషల్ మీడియా, ఇన్‌ఫ్లూయెన్సర్లు వెంటనే ఆ తప్పుడు కథనాలను తొలగించాలి. లేదంటే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. నోటీసులు జారీ చేస్తాన"ని రష్మిక ఎక్స్‌లో విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.





# డాల్బీ ఫార్మేట్‌లో పెద్ది

తెలుగులో అగ్ర తారల సినిమాలు అత్యాధునిక సాంకేతిక హంగులతో రూపొందుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలవుతుండడంతో అందుకు తగ్గ ప్రమాణాలు తమ సినిమాల్లో కనిపించేలా జాగ్రత్తలు తీసుకొంటున్నాయి నిర్మాణ సంస్థలు. రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రాన్నీ డాల్బీ సినిమాస్ ఫార్మేట్‌లో విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు ప్రకటించాయి. ప్రత్యేకమైన కథా నేపథ్యం, భారీస్థాయి యాక్షన్ అంశాలు, భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ సినిమా డాల్బీ ఫార్మేట్‌లో ప్రేక్షకులకు మరింత ఘనమైన, ప్రత్యేకమైన అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు చెప్పాయి. ఈ ఏడాది భారీస్థాయి అంచనాల మధ్య రూపొందుతున్న సినిమాల్లో 'పెద్ది' ఒకటి. ఏప్రిల్ 30న విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకుడు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు.



# ఆశను కోల్పోవద్దు.. విడాకుల తర్వాత హన్సిక మొదటి పోస్ట్

నటి హన్సిక తన భర్త నుంచి విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. నాలుగేళ్ల వివాహబంధానికి ముగింపు పలికారు. విడాకుల అనంతరం ఆమె తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. పంజాబీ పదం 'చార్దీ కలా..' అని రాశారు. ఎప్పుడూ ఉత్సాహంతో ముందుకుసాగాలని.. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దని దీని అర్థం.2022 డిసెంబర్‌లో సోహైల్-హన్సిక వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో ఆమె సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలీట్ చేయడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి. మార్చి 11న వీరికి కోర్టు విడాకులు మంజూరుచేసింది.



# పెళ్లికి ముందు ఆ విషయం గురించే చర్చించుకునేవాళ్లం - అల్లు శిరీష్

తన పిల్లలు ఇంట్లో తెలుగులో మాట్లాడేలా పెంచుతానంటున్నారు అల్లు శిరీష్ . తన ప్రియురాలితో పెళ్లిపీటలెక్కిన ఆయన తాజాగా ఆంగ్ల మీడియాతో ప్రేమ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. నయనికకు సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఎక్కువని చెప్పారు."మేం ప్రేమలో ఉన్నప్పుడు ఎప్పుడూ పెళ్లి గురించే మాట్లాడుకునేవాళ్లం. మాకు పుట్టే పిల్లలు ఇంట్లో తెలుగులోనే మాట్లాడాలని నా కోరిక. దాని గురించి కూడా మేం చర్చించుకున్నాం. నయనిక సెన్స్ ఆఫ్ హ్యూమర్ అంటే నాకు ఇష్టం. అలాగే ఏ విషయమైనా నచ్చకపోతే నచ్చలేదని ముక్కుసూటిగా చెబుతుంది. నా సినిమాల్లో నచ్చిన విషయాలను పంచుకుంటుంది. ఇండస్ట్రీకి సంబంధం లేని వ్యక్తి అయినప్పటికీ నయనిక నా వర్క్‌ను పూర్తిగా అర్థం చేసుకోగలదు" అని శిరీష్ చెప్పారు.ఇక తన డేటింగ్ రోజుల గురించి చెబుతూ కాఫీ షాప్‌నకు వెళ్లిన తర్వాత వారి ప్రేమ విషయం బయటకు వచ్చిందని చెప్పారు. "మేం కాఫీ షాప్‌నకు వెళ్లిన విషయం మా అత్తయ్యకు (చిరంజీవి భార్య సురేఖ) తెలిసింది. మమ్మల్ని చూసినవాళ్లు ఆమెకు ఫోన్ చేసి అడిగారు. అలా మా ప్రేమ విషయం ఇంట్లో తెలిసింది. దీంతో నేను కూడా నయనికపై ఉన్న ప్రేమను ఇంట్లో చెప్పా.. అందరూ అంగీకరించడంతో మేం ఒక్కటయ్యాం. నయనికను వాళ్ల నాన్న ఎలా చూసుకున్నాడో నేను కూడా అలానే చూసుకోవాలనుకుంటున్నా" అని తెలిపారు.



# యూత్ కి నచ్చేలా.. కిరణ్ అబ్బవరం కొత్త సినిమా

యువ హీరో కిరణ్ అబ్బవరం గురువారం 'యూత్' అనే కొత్త చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశాడు. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను బట్టి ఇదొక యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అని అర్థమవుతోంది. తమిళంలో ఇదే పేరుతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని హౌస్ ఫుల్ వినీత్, సందీప్ తెలుగులో విడుదల చేస్తున్నారు.కెన్ కరునాస్, అనిష్మ అనిల్ కుమార్, దేవదర్శిని చేతన్, సూరజ్ వెంజరముడు, ప్రియాన్ని యాదవ్, మీనాక్షి దినేష్ ఇందులో ముఖ్యపాత్రలు పోషించారు. కెన్ కరునాస్ అండ్ గ్యాంగ్ దర్శకత్వం వహించారు. త్వరలోనే తమిళంతో పాటు తెలుగులోనూ విడుదల కాబోతోంది. ప్రేమలు, లిటిల్ హార్ట్స్ చిత్రాల తరహాలో ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# కొత్త సినిమాలకు ఊరట.. సినిమా టికెట్ రేట్ల పెంపుపై సుప్రీంకోర్టు స్టే



సినిమా టికెట్ ధరల పెంపుపై ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. టికెట్ రేట్లు పెంచాలంటే సినిమా విడుదలకు 90 రోజుల ముందే ప్రభుత్వం జీవో జారీ చేయాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై శుక్రవారం విచారణ జరగ్గా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చందూర్కర్ కూడిన ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. ప్రస్తుతానికి టికెట్ ధరల పెంపుపై ఎప్పుడూ అనుసరిస్తున్న విధానాన్నే కొనసాగించాలని సూచించింది.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131